* విశ్వభారతీ కిఖా: నమ్ *
దెందులూరు, ప. గో. జిల్లా. ఆంధ్ర. ఫోన్ నెం: 6.
రెండు దశాబ్దాలుగా, విద్యా—వైజ్ఞానిక కళా రంగాల్లో, తన అపార వితరణ, సంసేవనం ద్వారా ఆంధ్ర విద్యార్థి లోకాన్నంతటినీ అలరించి, మలచి, సంతరించుచున్న కారణంగా వలపలతో సహా అఖిలాంధ్రావనికి అమిత ప్రీతిపాత్రమై హారతులందుకొంటున్న ఏకైక ప్రజాహిత గురుకుల విద్యా సంస్థ. అన్నిట నుజ్జ్వల.
తిరిగి తరగతులు ప్రారంభం: 1—6—1666
వివరములకు ముందు 0.25 పోస్టేజిస్టాంపులతో
"ప్రిన్సిపాల్"

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53. సంచిక 81

కవిరాజీయన్.యన్.సేన్ & కంపెనీ
కలకత్తాలోనిచేతయిదుదేయబడిన ప్రశస్తమైన
పంచతిక్తకషాయ
మలేరియామొదలగు విషజ్వరములకు బ్రహ్మాండమైనఔషధము
కవిరాజీయన్.యన్.సేన్ & కంపెనీ, కలకత్తా
ఆంధ్ర, మైసూరు రాష్ట్రములకు సోలేజెంట్లు:
ఆర్కిట్రేడ్ ఏజన్సీస్
పి. బి. నెం. 116
విజయవాడ-1.

విజయవాడ, సోమవారం 20-6-1966 THE ANDHRA PATRIKA MORNING *** 6 పుటలు 10 పైసలు

శాశ్వతంగా దుర్భిక్షం నివారణకు జాతీయపథకం ఆవశ్యకత

తిరుపతిలో దక్షిణరాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదన ఆమోదం

4వ పంచవర్ష ప్రణాళికలో భాగంగాచేర్చి అవసరమైన ఆర్థిక సహాయం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్థన

తిరుపతి, జూన్ 19 :

ఆంధ్ర, మహారాష్ట్ర, మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో నిరంతరం దుర్భిక్షానికి గురి అవుతున్న 1 లక్ష చదరపు మైళ్ళ ప్రాంతంలో 2 న్నర కోట్ల ప్రజల బాధను జాతీయ సమస్యగా పరిగణించాలని, వారి బాధనివృత్తికి జాతీయ పథకాన్ని రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రతిపాదనను ఇక్కడి సమావేశమైన నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు బలపరచారు.

ఈ పథకం పంచవర్ష ప్రణాళికలో భాగం కావాలని అందుకు కావలసిన నిధులను కేంద్రం కేటాయించాలని కూడా వీరు కోరారు.

దుర్భిక్ష నివారణకు తాత్కాలికచర్యలవల్ల ప్రయోజనంలేదు. దీర్ఘకాలిక పథకాలు అవసరమని విజ్ఞప్తి చేశారు.

వచ్చే 10 ఏళ్ళలో 600 కోట్ల రూ. కావాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. నిరంతర దుర్భిక్షానికి గురిఅయ్యే ప్రాంతాలను జలసంపదగల రాష్ట్రాలనే మద్రాసు ముఖ్యమంత్రి సూచనను కూడా ముఖ్యమంత్రులు ఆమోదించారు. అయితే తగుపథకాలను రూపొందించడంలో నిపుణులకు సలహా అవసరమని, వారివల్ల అవరోధాలు తప్ప పని జరగదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన వాదనను మైసూరు ముఖ్యమంత్రి సమర్థించారు. తమకు తక్షణం కావలసింది అవసరమైన నిధులను కేటాయింపు అని స్పష్టంచేశారు.

రాష్ట్ర ఆదాయం ఎంతో ఖర్చును భరించలేదన్నారు, అయితే కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వీరిభావాలతో ఏకీభవించలేదు. కేవలం డబ్బు ఖర్చుచేయడంవల్లనే ఫలితాలు కన్పించవని, ఆధునిక పద్ధతులలో వ్యవసాయాభివృద్ధి చేయడం ఆలోచించడం, శాస్త్రీయ, సాంకేతిక దృక్పథంతోను తగుచర్యలు చేపట్టడం అవసరమని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. వ్యవసాయంలో పూర్వకాల పద్ధతులు, ఆలోచనలు విరమించాలని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

పాతపద్ధతులలో ఆలోచించినంతకాలం దుర్భిక్షనివారణకు, వ్యవసాయరంగం అభివృద్ధికి శాశ్వత పరిష్కారమార్గం కన్పించదని ఆయన వాదించారు.

—:o:—

ఆర్మీనియన్ చర్చి ఆర్చిబిషప్ లూసెన్ 16వ న్యూఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో సంభాషణలు జరుపుతున్న దృశ్యం.

మణిపూర్‌లో పరద భీభత్సం

ఇంఫాల్ పట్టణంలో విస్తృత ప్రాంతం జలమయం

ఇంఫాల్, జూన్ 19 : గత 50 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత ఉధృతంగా వరదలు వచ్చిన ఇంఫాల్ పట్టణంలో రాకపోకల సంబంధాలు పూర్తిగా తెగిపోయినవి.

పట్టణంలో పెక్కుప్రాంతాలు జలమయమైనాయి. ఇంఫాల్‌నదికట్టకు భారంవద్ద గండి పడినది.

ధనమంజరి కాలేజీకాలనీ, పబ్లిక్‌వర్క్స్ శాఖ కార్యాలయం, రాష్ట్ర ఆర్థిక, అభివృద్ధి శాఖలమంత్రుల నివాసాలు, ప్రధానమార్కెట్ అయిన ఖిదిరాంబంద్‌బజారు జలమయమైనవి.

ఇంఫాల్‌నదికి సింగ్‌జెమిబజార్‌వద్ద కూడా గండి పడిందువు పోయిన్—బద్మాలోడ్డుతో నదో విస్తృత ప్రాంతాలు మునిగిపోయినవి.

ఇంఫాల్—దిమాపూర్ రోడ్డు కూడా మునిగిపోయినది.

దూరపుప్రాంతాలకు బస్సుసర్వీస్‌లను రద్దు చేశారు. పెక్కు పూరిళ్ళు కూలిపోయినవి. వేలాదిప్రజలు నిర్వాసితులైనారు. అన్నులకు అపారమైన నష్టం కలిగింది.

మణిపూర్ మిగిలిన ప్రాంతాలనుంచి వివరాలు ఇంకా అందలేదు.

పి.వి.జి. రాజుతో సంజీవయ్య, రఘురామయ్యగార్ల చర్చలు

కేంద్రంలో సంజీవరెడ్డిని రాష్ట్రంలో బ్రహ్మానందరెడ్డిని బలపరుస్తానని రాజుపున: ధ్ఘాటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, సాంకేతిక అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఇవాళ ఉదయం రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. జి. రాజును వారి బసలో కలుసుకొని సమాలోచనలు చేశారు. ఆంధ్ర కాంగ్రెసు వాదులు ఐకమత్యంతో మెలగవలసిన అవసరాన్ని గురించి వారు మాట్లాడినట్టు అభిజ్ఞ వర్గాలవారు చెబుతున్నారు.

అంతకుముందు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, రాష్ట్ర రెవిన్యూశాఖామంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి 'లేక్‌వ్యూ' అతిథిగృహంలో మంత్రులు శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్యలను కలుసుకున్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ నూకల నరోత్తమరెడ్డి, లోక్‌సభ సభ్యుడు శ్రీ రాజా రామేశ్వరరావు, శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్యలను ఇవాళ అతిథిగృహంలో కలుసుకున్నారు. శ్రీ బొమ్మగంటి సత్యనారాయణ ప్రభృతులు కేంద్రమంత్రు లిద్దరినీ నిన్న కలసుకున్నారు.

అనేకమంది కాంగ్రెస్‌వాదులు ఇవాళ ఈ నాయకులను కలసి మాట్లాడారు. శ్రీ సంజీవయ్య, శ్రీ సంజీవరెడ్డి కలుపుదం కాంగ్రెస్‌వాదులు హర్షిస్తున్నారు, ఉభయ వర్గాలలో ఈ ఐక్యత పరిణామాలు ఎలా వుంటాయో వేచిచూడవలసిందే అనేవారణ ద్యోతకం అవుతోంది. ఇక రాష్ట్రంలో వర్గాలు అనేవి లేవు అని మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న ప్రకటించారు.

శ్రీ పి. వి. జి. రాజును శ్రీ సంజీవయ్య, శ్రీ సంజీవరెడ్డిగార్ల సౌహార్దత్వ ఐక్యతాన్ని గూర్చి వ్యాఖ్యానించవలసిందిగా ఆంధ్రపత్రిక ప్రతినిధి కోరగా, కాంగ్రెసులో బలపరచగానికి, భారత నాయకత్వంలో శ్రీమతి ఇందిరాగాంధిని బలపరచడానికిచేసే నిర్ణయాలు

(మిగతా 3 వ పేజీలో)

తిరువేంకటంలో 400మంది బైఠాయింపు సత్యాగ్రహం

తిరువేంకటం, జూన్ 19 : తమ కోర్కెలను తీర్చవలసినదిగా ఒత్తిడిచేస్తూ కేరళ ప్రభుత్వానికి చెందిన నౌకర్లు, వాచ్:మన్‌లు, పారిశుధ్య పనివారు సుమారు 400 మంది నేడిక్కడ రాజభవన్‌కు 400 మీటర్ల దూరములో ప్రధాన రహదారిపై ఏడు గంటల సేపు బైఠాయింపుగా నిరాహారదీక్ష జరిపారు.

రాజభవన్ ముందే నిరాహారదీక్ష జరపాలని వారు తలపెట్టారు కాని దానికి 400 మీటర్ల లోపల ఎట్టి ప్రదర్శనలు జరగరాదని కలెక్టరు ఉత్తర్వు విధించినందువల్ల, వాటర్‌వర్క్స్ కార్యాలయంవద్ద వారు బైఠాయించి నిరాహారదీక్ష జరిపారు. వేతనాల స్కేలును, కరవుభత్యం సవరించాలని వారు కోరుతున్నారు.

—:o:—

ప్రధానిచే బదరీనాథ ఆలయం సందర్శన

బదరీనాథ్, జూన్ 18 : ప్రధాని ఇందిరాగాంధి నేటి సాయంకాలం ఇక్కడ 10,300 అడుగుల ఎత్తులోని పవిత్ర బదరీనాథ్ దేవాలయాన్ని సందర్శించారు. ఆమె వెంట ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతకృపలానీ కూడా ఉన్నారు.

ఆలయంలోని ప్రధాన అర్చకుడు సర్వలాంఛనాలతో ప్రధానికి స్వాగతంచెప్పారు. శ్రీమతి గాంధి, వేదమంత్రోచ్చారణలమధ్య గుడిగంటలు మ్రోగించి ఆరతి ఇచ్చారు. అనంతరం భక్తులైన యాత్రికులు శ్రీమతి గాంధినిచూసి, అభినందించేందుకు ఆలయం ఆవరణకు చేరారు.

ఎన్నికల సంఘంలో 11వ సానం

భర్తీ చెయ్యాలని సంజీవయ్య, ఎ. సి. కోరే సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19 : ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘంలో ఇప్పుడు 10 మంది సభ్యులే ఉన్నారు. 11వ స్థానాన్ని భర్తీచేయవలసి ఉంది. ఇప్పుడు దాన్ని భర్తీచెయ్యాలని కొందరు అంటున్నారు. ఈ స్థానానికి ఎన్నికలు జరగాలని శ్రీ సంజీవయ్య, శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి ప్రభృతులు కోరవచ్చునని తెలుస్తోంది.

శాసనసభ నియోజకవర్గంనుంచి శాసన పరిషత్తు ఎన్నికలకుగాను రాష్ట్ర ఎన్నికల సంఘం సిఫార్సుచేసిన అభ్యర్థుల జాబితాను ఒక్క మార్పు మాత్రంతో కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించిన కారణంచేత శ్రీ సంజీవరెడ్డివర్గం మాట చెల్లుబడి కాలేదనీ, అధికారపక్షం నెగ్గుకు వచ్చిందనీ అన్నారు. ఇదుమూలంగా శ్రీ సంజీవరెడ్డి వర్గం ప్రతి

(మిగతా 3 వ పేజీలో)

కటిహార్‌లో మైక్రోవేవ్ టెలికమ్యూనికేషన్ టవర్

కటిహార్, జూన్ 18 : గత మూడు మాసాలుగా కటిహార్ నగరంలో కడుతున్న 313 అడుగుల ఎత్తుగల మైక్రోవేవ్ టెలికమ్యూనికేషన్ ధ్వజం పూర్తికావచ్చిందని, మరి రెండు నెలలో దానికి ప్రారంభోత్సవం జరుగగలదని ధృవపడింది.

ఇది ఒక రైలు కలకత్తా అసన్‌సోల్‌తోను, మరోవైపు ఉత్తర బెంగాల్, అస్సాం ఈశాన్య సరిహద్దు ప్రాంతంతోను సంబంధాలను కలుపుతుంది కనుక భారత్‌లో ఇది అతి ప్రధానమైన మైక్రోవేవ్ టెలికమ్యూనికేషన్ వ్యవస్థ అని అధికారవర్గాలవారు పేర్కొన్నారు. ఇది దేశంలో రెండవ పెద్ద మైక్రోవేవ్ ధ్వజం. మొదటిది పశ్చిమబెంగాల్‌లోని బెల్పారిలో 330 అడుగుల ఎత్తున ఉన్నది. మూడవది డార్జిలింగులో ఉంది. దాని ఎత్తు 300 అడుగులు.

గూడ్సుతో ఎక్స్‌ప్రెస్ ఢీ

అజ్మీర్ దగ్గరజరిగిన సంఘటనలో 15 మంది దుర్మరణం : 59 మందికి తీవ్రగాయాలు

జైపూర్, జూన్ 19 :

ఢిల్లీ వెడుతున్న అహ్మదాబాద్ ఎక్స్‌ప్రెసు రైలు నేటి ఉదయం అజ్మీర్‌కు 13 కిలో మీటర్లదూరంలో లాడ్నూరావద్ద ఆగివున్న ఒక గూడ్సు రైలును ఢీకొనడంతో 15 మంది మరణించారు. 59 మంది తీవ్రంగా గాయపడ్డారు.

గాయపడినవారిని చికిత్సకోసం అజ్మీర్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదప్రాంతానికి కూడా వైద్యదళాలను పంపించారు.

ఈ ప్రమాదం నేటి ఉదయం 7—50 గంటలకు జరిగిందని డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ ఇక్కడ తెలియజేశారు.

లాడ్నూరాస్టేషన్‌వద్ద ఆగివున్న గూడ్సు రైలు వెనుకభాగంలోకి ఎక్స్‌ప్రెస్‌రైలు చొచ్చుకొనిపోయినదని అయన చెప్పారు.

ప్రమాదం సంభవించిన చోటకు తక్షణం వైద్యులను పంపినట్లు డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ తెలియజేశారు.

48 మంది క్షతగాత్రులను ఇక్కడ విక్టోరియా ఆస్పత్రిలోనూ, రైల్వే ఆసుపత్రులలోనూ చేర్చారు. ఆస్పత్రికి తీసుకువెడులుండగా ముగ్గురు వ్యక్తులు మరణించారు.

ఈ ప్రమాదంలో ఏడు గుడ్సు పెట్టెలు

(మిగతా 3 వ పేజీలో)

అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థుల నిర్ణయం: సంజీవయ్యకే అధికారం

సంజీవరెడ్డితో కుదిరిన ఒప్పందం వివరాలు : ఇందిర నాయకత్వాన్ని బలపరచాలని షరతు ఆమోదం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19 : శ్రీ సంజీవయ్య, శ్రీ సంజీవరెడ్డి నిన్న ఢిల్లీలో చేసుకున్న ఒప్పందాన్ని అనుసరించి ఇప్పటికేగాక, 1967 ఎన్నికల అనంతరంకూడా శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన్నే బలపరచడం మొదటి షరతుగా నిర్ణయించుకున్నారని, ఆమె నాయకత్వం దేశశ్రేయస్సుకు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తోంది.

తరువాత రాష్ట్ర శాసనసభలకు పెట్టే అభ్యర్థుల చేసుకునే నిర్ణయాలు శ్రీ దామోదరం సంజీవయ్య నాయకత్వన శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి, శ్రీ నూకల రామచంద్రారెడ్డి, శ్రీ కొత్త రఘురామయ్య నడవుకోవాలని నిర్ణయించుకున్నట్లుకూడా తెలుస్తోంది.

పార్లమెంటుకు సంబంధించిన స్థానాలలో శ్రీ రఘురామయ్య, రాజారామేశ్వరరావులాంటి వారి సలహాలుకూడా తీసుకుని, అవసరమైతే వుడు శ్రీ సంజీవరెడ్డిగారి సలహాలు పొందవచ్చునని అనుకున్నారట.

రాష్ట్ర ఎన్నికల సంఘంలో శ్రీ అలంపాటి వెంకట్రాపయ్య స్థానంలో నిర్వహించ భారిని నింపేటప్పుడు శ్రీ సంజీవయ్యగారి సలహా మేరకు వ్యవహరించాలని అనుకున్నట్లు తెలుస్తోంది.

ఈ విషయం శ్రీ నూకల రామచంద్రారెడ్డి, శ్రీమతి సంజీవయ్య, సంజీవరెడ్డి, శ్రీ రఘురామయ్యల గౌరవార్థం ఏర్పాటుచేసిన విందు సమావేశంలో శ్రీ సుబ్బారెడ్డి, వారికి పండు భోజనాలు పెట్టారు. శ్రీ ఎ. హనుమంతరావు, శ్రీ వేమిరెడ్డి హనుమంతరావు, శ్రీ సత్యనారాయణ, శ్రీ సంజీవయ్య, రఘురామయ్య ప్రభృతులు ఇవాళ శ్రీ సంజీవయ్య, రఘురామయ్య ప్రభృతులను కలిశారు.

రాష్ట్ర కాంగ్రెసు రంగంలో ముందు అధికారవర్గానికీ, వ్యతిరేక వర్గానికి బలాబలాలు పరీక్ష రావచ్చునని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

కలకత్తా, జూన్ 19—తమ వద్ద అదనంగా వున్న కొంత ఉక్కుని భారత దేశానికి విక్రయించటానికి ఒప్పుకోనట్లు కనిపిస్తున్నారు వున్నది.

ఈ ధాన్యంవలన దేశంలో లోటు కొంతవరకు తగ్గుతుందని ఆర్థికమంత్రి శ్రీ ఎల్. కె. ఝా అన్నారు.

ఉక్కుకొనుగోలు విషయమై చర్చలు రంగూన్ వెళ్ళి, తిరిగి వచ్చిన శ్రీ ఝా నేడు పత్రికా విలేకరులతో మాట్లాడారు.

'స్వార్థ రాజకీయాలు ఏ మాత్రం తగవు'

నదీజలాల వినియోగంపై దక్షిణాది ముఖ్యమంత్రులకు శ్రీ సుబ్రహ్మణ్యం సలహా

తిరుపతి, జూన్ 19 :

నదీ జలాల వినియోగం విషయంలోను తదితర విషయాలలోను రాజకీయాలు తగవని, నిపుణుల సంఘాల సిఫారసులను ఆమోదించాలని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో సూచించారు.

దేశ సహజసంపదలను సక్రమంగాను, సంపూర్ణంగాను వినియోగించుకొనడానికి ప్రాంతీయ ప్రయోజనాలు అవరోధం కారాదని ఆయన అన్నారు.

దక్షిణాదిలో అనావృష్టికి గురిఅయిన ప్రాంతాలలో కట్టుదిట్టమైన సహాయక చర్యలు తీసుకొనడం అవసరమని, అనావృష్టి పరిస్థితులను ఎదుర్కొనేందుకు నీటివనరుల నుంచి గరిష్ఠ ప్రయోజనాన్ని పొందేందుకు ముఖ్యమంత్రుల మధ్య సహకారం అవసరమని ఆయన నొక్కిచెప్పారు.

కృష్ణా, గోదావరి, నర్మదానదుల నీటిని పంచుకొనే విషయంలో ప్రాంతీయతత్వాల ప్రమేయం లేకుండా ఇరుగుపొరుగురాష్ట్రాలు ఒక ఒప్పందానికి రావాలని ముఖ్యమంత్రులకు శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

"రైల్వేస్టేషన్‌లవద్ద రైలుమార్గాలమీద జరుగుతున్న కొన్ని ప్రదర్శనలను" ఆయన ఈ సందర్భంలో ప్రస్తావించి, ఈ ప్రదర్శనలకు వినియోగించే కాలాన్ని నిర్మాణాత్మక కార్యకలాపాలకు ఉపయోగిస్తే బాగుంటుందని ఆయన అన్నారు.

దేశం ఈనాడు అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటోందని, వీటిని అధిగమించేందుకు పెక్కుసమస్యలను పరిష్కరించవలసి వుంటుందని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. ఇందుకు ఇతోధికమైన క్రమశిక్షణ, అవగాహన అవసరమని అన్నారు.

ఈ సందర్భంలో ముఖ్యమంత్రులు ఆదర్శప్రాయంగా వ్యవహరించాలని ఆయన సలహా యిచ్చారు.

కేటాయింపులు ఎక్కువచేసినంత మాత్రం చేత క్షామపీడిత ప్రాంతాలలో దుర్భిక్షపరిస్థితులను ఎదుర్కొనేవీలు వుండదని, లభ్యమైన ఆర్థికవనరులన్నీ సక్రమంగా వినియోగమయ్యాయని తాము ఖచ్చితంగా చెప్పజాలమని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

మనుష్య సంపదను, వస్తుసంపదను సంపూర్ణంగా వినియోగించుకొనకపోయినట్లయితే సొమ్ము కేటాయింపు ఎక్కువ చేసినందువల్ల ద్రవ్యోల్బణం ఎక్కువ కాగలదని ఆయన అన్నారు.

భూగర్భ నీటివనరులతోపాటు లభ్యమయ్యే అన్నిరకాల అదనపు నీటివనరుల గురించి, సమగ్రమైనసర్వే జరగాలని ఆయన చెప్పారు.

శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకొనడంద్వారా, సహజసంపదను ఉపయోగంలోనికి తెచ్చుకోవాలన్నారు.

అనావృష్టి పరిస్థితులను తట్టుకోగల పంటల రకాలను కనుగొనవలసిందిగా భారత వ్యవసాయ పరిశోధన మండలిని కోరామన్నారు.

పశుసంపదను, కోళ్ళు మొదలైనవాటిని అభివృద్ధిపరచుకోవలసిన అవశ్యకత కలదని ఆహారమంత్రి నొక్కి చెప్పారు.

విజ్ఞానశాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకుని, వ్యవసాయోత్పత్తిని 100 శాతంనుంచి 200 శాతంవరకూ అభివృద్ధిపరచుకోకపోతే, ఆహార సమస్యను పరిష్కరించుకునే వీలు ఉండదన్నారు.

అందువల్లనే ఐదు, పది శాతం అధికోత్పత్తి జరగాలని సూచించేవారంటే తమకు మిగుగ కలుగుతున్నదనీ, వీరికి దూరదృష్టి ఏమాత్రం లేదనీ ఆయన విమర్శించారు.

వ్యవసాయాభివృద్ధికై సాంప్రదాయక వైఖరి పద్ధతులనే కట్టుబడి ఉండాలన్న వైఖరినికూడా శ్రీ సుబ్రహ్మణ్యం విమర్శించారు.

ఈ "గోమయమస్తత్వం"పోయి, శాస్త్రీయ దృక్పథం అలవడాలని ఆయన చెప్పారు.

ప్రణాళికలో ప్రాధాన్యక్రమాన్ని ప్రస్తావించి, వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆహారమంత్రి అంగీకరించారు.

అయితే వ్యవసాయాన్ని పరిడేనిలోనూ సంబంధం లేకుండా అభివృద్ధిపరచేందుకు వీలు లేదనీ, సర్వతోముఖమైన అభివృద్ధి కృషిలో ఇది ఒక భాగం కావాలనీ ఆయన అన్నారు.

పరిశ్రమలు లేనింతగా అభివృద్ధిచెందకపోతే, వ్యవసాయాభివృద్ధి అహాహ్యమనికూడా ఆయన అన్నారు.

వ్యవసాయంపీద ఆధారపడే జనాభాను కొంతవరకూ వ్యవసాయేతరరంగానికి మార్చి గాని, వ్యవసాయేతరరంగానికిగల సాధనసంపత్తిని కొంతవరకు వ్యవసాయరంగానికి బదిలీచేసిగాని అధికోత్పత్తి సాధించవచ్చునని ఆయన తెలియజేశారు.

వైల్వే ప్రమాదాల చర్చకు ఉన్నతాధికారుల సమావేశం

ఈ 21న ఏర్పాటు: పాటిల్ ప్రకటన

బొంబాయి, జూన్ 19 :

జూలై 21 వ తేదీన ఢిల్లీలో రైల్వే సాంకేతికాధికారులను, జెనరల్ మానేజర్‌లను, తదితర సాంకేతికశాఖకు చెందినవారిని తాము సమావేశానికి ఆదేశించామనీ, యీ ప్రమాదాల దృష్ట్యా తాము కొన్ని కఠినమైన చర్యలు తీసుకొనదలిచామని శ్రీ పాటిల్ నేడు విలేఖరులకు ప్రకటించారు.

అజ్మీర్ దగ్గరలాడ్‌పురాలో జరిగినరైలుప్రమాదం రైల్వే మంత్రిత్వశాఖకు వ్యక్తిగతంగా నాకు అత్యంత సంభ్రమాత్మికమైన దెబ్బ" అని రైల్వేమంత్రి శ్రీ పాటిల్ నేడు అన్నారు.

ఇంకా తాము మాతుంగా రైలుప్రమాదం లేసిన దెబ్బనుంచి కోలుకోకమునుపే ఈ లాడ్‌పురా ప్రమాదం పిడుగులా తాకిందని రైల్వేల మంత్రి విలేఖరులకు చెప్పారు. ఇలా ఒకదాని వెంట ఒకటి ప్రమాదాలు జరగడంలో నాకు విధి హస్తం కనపడుతున్నది అని శ్రీ పాటిల్ అన్నారు.

రైల్వేమంత్రి చాలా విచారంగా క్రుంగిపోయి ఉన్నారు. గద్గద్గిక స్వరంతో మాట్లాడారు. ఈ రైలుప్రమాదాలకు విద్రోహచర్యలే కారణాలా అని విలేఖరులాయనను ప్రశ్నించారు. అప్పాంలోను, బెల్గాంలో ఖానాపూర్‌వద్ద జరిగినప్రమాదాలవెనుక విద్రోహక చర్యలు ఉండదానికి అవకాశం నిస్సందేహంగా ఉండవచ్చునుకాని, మాతుంగా రైలుప్రమాదం విద్రోహచర్యయని తాము అనుకోలేదని శ్రీ పాటిల్ జవాబు చెప్పారు.

ఆయన ఇలా అన్నారు : ఇటీవల జరిగిన మాతుంగా రైలుప్రమాదం థ్రి కొట్టుకొనడంవల్లనే జరగడం, అలాగే నేటి ఉదయం ప్రమాదంకూడా అలాగే 7 నిలుపు ప్రాంతం లోపే రెండు రైళ్ళు ఢీకొని సంభవించటం నన్ను కలవరపెడుతున్నది. ఇవాళ ఈ రెండు సంఘటనలు ఒక్కటిగానే ఉండటం యాదృచ్ఛికంగావచ్చు".

21 న ఇంజనీర్ల సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 19 : దేశంలో ఇటీవల సంభవించిన రైలుప్రమాదాల దృష్ట్యా రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ దేశంలోని ఎనిమిది రైల్వే మండలాల చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్లను, చీఫ్ మెకానికల్ ఇంజనీర్లను, చీఫ్ సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్ ఇంజనీర్లను ఈ 21వ తేదీన ఢిల్లీలో సమావేశపరుస్తున్నారు.

బెంగాల్
లాంపు ఎక్కువ కాంతివంతమైనది
ఎక్కువకాలం మన్నుతుంది.
ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఏజెంట్లు :
జి. ఎ. పరశురాం అండ్ కంపెనీ,
బెంగాల్ మార్కెట్, సికింద్రాబాద్ రోడ్డు
అబిడ్స్, హైదరాబాద్—4.
CHARI.

కావలెను

(ఎ) డిస్ట్రిక్టు సేల్సు ఆర్గనైజరు—నెలకు రు. 400 జీతము మీదను (బి) స్థానిక సేల్సు ఆర్గనైజరు నెలకు రు.170 జీతము మీదను (సి) సేల్సుమన్ : నెలకు రు. 150 జీతము మీదను కావలెను. అర్హతలు: సేల్సులో అనుభవముండవలెను. కనీసవిద్యార్హతమెట్రిక్. రిటైరైన ఉద్యోగులుకూడా అర్హులు. నిర్ణీత ఫారంలో దరఖాస్తు పంపవలెను. ఫారానికిరు 1/— వెలువగల క్రానెడ్ పోస్టల్ ఆర్డరు, P.B.NO. 5552, భాంజే—14నకుపంపి, పొందవచ్చును.

కావలెను

పూర్తి అర్హతలుగల గ్రేడ్ II తెలుగు పండితులు ఇద్దరుకావలెను. హెడ్‌మాస్టర్ & కరస్పాండెంట్, లూథరన్ హైస్కూల్, పెద్దాపురంవారికి దరఖాస్తు చేయవలెన . దరఖాస్తు నకళ్లు జిల్లా విద్యాశాఖాధికారి, కాకినాడ వారికి పంపవలెను. డిపార్ట్‌మెంటల్ నిబంధనలనుసరించి జీతం ఇవ్వబడును.

కావలెను

టెలిఫోన్ ఆపరేటర్లు, టెలిగ్రఫిస్టులు, సిగ్నలర్లు, వైర్‌లెస్ ఆపరేటర్ల ఉద్యోగములకు ట్రెయినింగ్ ఇవ్వబడును. పూర్తి వివరములకు విద్యార్థులు తెలుపుచూ 25 పైసలు పంపుడు. ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ టెలిటెక్నాలజీ(Regd.& Recognised) ఇర్విను పేట, రాజమండ్రి—2.

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ

నోటిఫికేషన్

No. 1525/Acad - I/66 Dt 14th June, 1966.

ఈక్రింద వివరించిన కోర్సుల మొదటి సంవత్సరములో, వానికి ఎదురుగా తెలుపబడిన కాలేజీలలో ప్రవేశము పొందుటకై నిర్ణీత ఫారములలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

కోర్సు పేరు	కాలేజి పేరు
1. ఎం. ఎస్‌సి. (అగ్రి)	1. కాలేజి ఆఫ్ అగ్రికల్చర్, రాజేంద్రనగర్, హైదరాబాద్—30.
2. బి. ఎస్‌సి. (అగ్రి)	1. కాలేజి ఆఫ్ అగ్రికల్చర్, రాజేంద్రనగర్, హైదరాబాద్—30. 2. అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల, గుంటూరు జిల్లా. 3. శ్రీ వెంకటేశ్వర అగ్రికల్చరల్ కాలేజి, తిరుపతి.
3. బి. వి. ఎస్‌సి.	1. కాలేజి ఆఫ్ వెటరినరీ సైన్సు, హైదరాబాదు—7. 2. కాలేజి ఆఫ్ వెటరినరీ సైన్సు, తిరుపతి.
4. బి. ఎస్‌సి. (హోమ్‌సైన్సు)	1. కాలేజి ఆఫ్ హోమ్‌సైన్సు, సైఫాబాద్, హైదరాబాద్—22.
5. బి. ఇడి. (హోమ్‌సైన్సు)	1. కాలేజి ఆఫ్ హోమ్ సైన్సు, సైఫాబాద్, హైదరాబాద్—22.

రాజేంద్రనగర్, అగ్రికల్చరల్ కాలేజి యందలి ఎం. ఎస్‌సి. (అగ్రి) ప్రీవియస్ తరగతి మరియు ఇంటిగ్రేటెడ్ బి. ఎస్‌సి. (అగ్రి) మొదటి ఏడాది కోర్సులందు ప్రవేశించుటకు ప్రాస్పెక్టస్‌తోల దరఖాస్తు ఫారములు ప్రిన్సిపాల్, కాలేజి ఆఫ్ అగ్రికల్చర్, రాజేంద్రనగర్, హైదరాబాదులోను, వారి ఆఫీసు పనివేళలలోగా పంపవలెను. తిరుపతి మరియు బాపట్ల యందలి అగ్రికల్చరల్ కాలేజీలలో ఇంటిగ్రేటెడ్ బి. ఎస్‌సి. (అగ్రి) కోర్సు మొదటి యేడాది (ఆంధ్ర ప్రాంతమునందలి ఆంధ్ర అభ్యర్థులు మాత్రము ప్రవేశమునకై) ప్రాస్పెక్టస్‌తోల అప్లికేషన్ ఫారమును ప్రిన్సిపాల్, అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల, గుంటూరుజిల్లా వారినుండి పొందవచ్చును. బి. వి. ఎస్‌సి., బి. ఎస్‌సి. (హోమ్‌సైన్సు) మరియు బి. ఇడి. (హోమ్‌సైన్సు) కోర్సులలో ప్రవేశమునకు ప్రాస్పెక్టస్‌తోకూడిన దరఖాస్తు ఫారములను తిరుపతి మరియు హైదరాబాదు నందుగల అగ్రికల్చరల్ కాలేజీల ప్రిన్సిపాల్సునుండి పొందవచ్చును. పోస్టుద్వారా దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్ పొందగోరు అభ్యర్థులు తమ అభ్యర్థనను 5—7—1966 తేదీకి మించకుండా అందుకు సంబంధించిన ప్రిన్సిపాల్‌కు పంపవలెను. సదరు అభ్యర్థనతో దరఖాస్తు ఫారము మరియు ప్రాస్పెక్టస్ ఖరీదుకు రు. 1/—ఎం. వో. పంపిన రసీదున్ను, 0—35 పైసలస్టాంపు వేసి స్వంత అడ్రసు వ్రాసిన 9"X4" కొలతల కవరున్ను జతపరిచి పంపవలెను.

ప్రవేశమునకు అర్హత :

1. ఎం. ఎస్‌సి (అగ్రి) ప్రీవియస్.

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీనుండి లేక ఉస్మానియా/ఆంధ్ర/ఎస్. వి. యూనివర్శిటీలనుండిగాని అభ్యర్థులు, అగ్రికల్చరల్‌లో బ్యాచులర్స్‌డిగ్రీ పొందియుండవలెను. లేక పై యూనివర్శిటీలచే ఈ డిగ్రీకి సమానముగా గుర్తింపబడిన యేదైన ఇతర పరీక్షగాని కనీసము రెండవ డివిజనలో ఉత్తీర్ణులై 50% మార్కులు అవసరమైన సబ్జక్టునందు పొందియుండవలెను. ఎం. ఎస్‌సి. (అగ్రి) డిగ్రీ కోర్సునకు ఈ యూనివర్శిటీ కాలేజీలలో సదరు యేండ్ల బోధనానుభవముగల గ్రాడ్యుయేట్ టీచర్లకున్ను మరియు ఎం. ఎస్‌సి. (అగ్రి) డిగ్రీ కోర్సు—ఎక్స్‌టెన్షన్‌నందు వెటరినరీ గ్రాడ్యుయేట్లకున్ను కాన్సిటీట్లు ప్రత్యేకింపబడినవి. వీరి ఎన్నిక నిర్ణయించిన పద్ధతిపై జరుగును.

2. 1 వ యేడాది ఇంటిగ్రేటెడ్ బి ఎస్‌సి (అగ్రి కోర్సు

1. పి. యు. సి. లేక హెచ్. ఎస్. ఎం. పి., హెచ్. ఎస్‌సి. (12 వ క్లాసు) లేక హెచ్. ఎస్. ఎం. పి. ఎస్. సి. (ఆంధ్ర) లేక ఇందుకు సమానమైన యే ఇతర పరీక్షగాని ఒకేదఫా ఉత్తీర్ణులై, ఫిజికల్ సైన్సెస్, బయోలాజికల్ సైన్సెస్ లేక నాచురల్ సైన్సెస్ మరియు అగ్రికల్చర్‌లలో యే రెండు సైన్సు సబ్జక్టులుగాని తీసికొనియుండి అందులో 40% మార్కులకు తక్కువ సైన్సు సబ్జక్టులలో పొందియుండకూడదు.

2. తేది 31 అక్టోబరు, 1966 నాటికి 16 యేండ్లు నిండియుండవలెను. ఎస్. ఎస్. ఎల్. సి. లేక ఇంటర్మీడియట్(సైన్సు మరియు ఎం.పి.సి. గ్రూపులలో) అర్హతలుగల వేలేజు లెవల్ వర్కర్లకు కాన్సిటీట్లు కేటాయింపబడినవి. ఇట్టివారు కనీసము ఐదు యేండ్ల సర్వీసు కలిగి 31 అక్టోబర్, 1966 నాటికి 40 యేండ్లలోపు వయస్సు ఉన్నయెడల ఎస్. ఎస్. ఎల్. సి. అర్హతగలవారికి ఇంటిగ్రేటెడ్ బి.ఎస్‌సి. (అగ్రి) 1 వ యేడాదియందు, ఇంటర్మీడియట్‌వారికి 2 వ ఏడాదియందు ప్రవేశము ఇవ్వబడును. ఈ వి. ఎల్. డబ్లు. వ్. అభ్యర్థులు అన్నివిధములు భర్తీ చేసిన తమ దరఖాస్తులకు అవసరమైన డాక్యుమెంట్లు జతచేసి డైరెక్టర్ ఆఫ్ అనిమల్ హస్బెండరీ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌వారి ద్వారా పంపుకొనవలెను.

3. 1 వ యేడాది ఇంటిగ్రేటెడ్ బి వి. యస్‌సి కోర్సు.

1. పి. యు. సి. లేక హెచ్. ఎస్. ఎం. పి. లేక హెచ్. ఎస్‌సి. (12 వ క్లాసు) లేక హెచ్. ఎస్. ఎం. పి. ఎస్. సి. (ఆంధ్ర) లేక ఇందుకు సమానమైన యే ఇతర పరీక్షగాని ఒకేదఫా ఉత్తీర్ణులై ఫిజికల్ సైన్సు మరియు బయోలాజికల్ లేక నాచురల్ సైన్సులలో యే రెండు సైన్సు సబ్జక్టులలోగాని తీసికొనియుండి అందులో 40% మార్కులకు తక్కువగా సైన్సు సబ్జక్టులలో పొందియుండకూడదు.

2. తేది 31 అక్టోబరు, 1966 నాటికి 16 యేండ్లు నిండియుండవలెను. పి. యు. సి. సైన్సు సబ్జక్టులతోను మరియు ఇంటర్మీడియట్ సైన్సు లేక ఎం. పి. సి.గ్రూపు అర్హతలతో పరీక్షలు కనీసము 5 యేండ్లు సర్వీసు కలిగి తేది 31 అక్టోబరు, 1966 నాటికి 40 ఏండ్లులోపు వయసుగలిగి వెటరినరీ లైవ్‌స్టాక్ ఇన్‌స్పెక్టరులుగా పని చేయుచున్నవారికి కాన్సిటీట్లు కేటాయింపబడినవి. పి.యు. సి. అర్హతగలవారికి ఇంటిగ్రేటెడ్ బి. వి. ఎస్‌సి. 1 వ యేడాదియందును ఇంటర్మీడియట్ అర్హతగలవారికి 2 వ యేడాదియందును ప్రవేశము ఇవ్వబడును. ఈ వెటరినరీ లైవ్‌స్టాక్ ఇన్‌స్పెక్టర్ అభ్యర్థులు అన్నివిధముల భర్తీ చేసిన తమ దరఖాస్తులకు అవసరమైన డాక్యుమెంట్లు జతచేసి డైరెక్టర్ ఆఫ్ అనిమల్ హస్బెండరీ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌వారి ద్వారా పంపుకొనవలెను.

4. 1 వ యేడాది బి. ఎస్‌సి (హోమ్ సైన్సు).

1. పి. యు. సి. లేక హెచ్. ఎస్. ఎం. పి., హెచ్. ఎస్‌సి. (12 వ క్లాసు) లేక హెచ్. ఎస్. ఎం. పి. యస్. సి. (ఆంధ్ర) లేక ఇందుకు సమానమైన యే ఇతర పరీక్షగాని ఒకే దఫా ఉత్తీర్ణులై ఈ క్రింద తెలిపిన మూడు సబ్జక్టులలో యేదైనా రెండు. పి. యు. సి. పరీక్షకు మల్టీపర్పస్ పరీక్షకు చదివియుండవలెను.

ఎ. ఫిజికల్ సైన్సెస్.
బి. బయోలాజికల్ లేక నాచురల్ సైన్సెస్ మరియు
సి. హోమ్‌హోల్డ్ ఆర్ట్స్—పి. యు. సి. లో లేక
మల్టిపర్పస్ పరీక్షలో డొమెస్టిక్ సైన్సు.

2. తేది 31 అక్టోబరు, 1966 నాటికి 16 యేండ్లు నిండియుండవలెను.

డొమెస్టిక్ సైన్సులో డిప్లొమా పొందియుండి కనీసము రెండు సంవత్సరముల అనుభవము మరియు ఎస్. ఎస్. ఎల్. సి. లేక దానికి సమానమైన విద్యార్హతగలవారికి బి. ఎస్‌సి. (హోమ్‌సైన్సు) నందు కాన్సిటీట్లు కేటాయింపబడినవి.

5. బి ఇడి. (హోమ్ సైన్సు).

ఈ యూనివర్శిటీనందుగాని లేక గుర్తింపబడిన యే యూనివర్శిటీనందుగాని బి. ఎస్‌సి. (హోమ్‌సైన్సు) పరీక్షయందు ఉత్తీర్ణత లేక హోమ్‌సైన్సు డిప్లొమాలో బి. ఏ. పరీక్షయందు ఉత్తీర్ణులై యుండవలెను.

అన్నివిధముల భర్తీ చేసిన దరఖాస్తులు ఆయా ప్రిన్సిపాల్‌కు 16 జూలై, 1966 తేదీకు లేక అంతకుముందుగా చేరునట్లు పంపవలెను.

ఈ తేదీ తరువాత అందినదరఖాస్తులు గుర్తింపబడవు.

కాన్ ఆఫీస్—"దిల్‌కుష్" సోమాజీగూడా, హైదరాబాద్—4.

ఎమ్ శ్రీరాములు,
రిజిస్ట్రార్.

వ్యాపారము

రు. 8/—లకే అందమైన రంగు, నమూనా లేకే ప్రాంతంది. రెండు జీలెలు తెప్పించుకొను వారికి ఒక బ్లవ్‌జ ఫ్రీ ఉచితము.స్టాకు కొద్దిగావున్నది. వెంటనే ఇంగ్లీషులో మీ ఆర్డరు పంపండి. Ruby Traders (S—AP) 5A/19, Daryaganj Delhi.

కావలెను

టెలిఫోన్ ఆపరేటర్లు, టెలిగ్రఫిస్టులు, సిగ్నలర్లు, వైర్‌లెస్ ఆపరేటర్ల ఉద్యోగములకు ట్రెయినింగ్ ఇవ్వబడును. పూర్తి వివరములకు విద్యార్థులు తెలుపుచూ 25 పైసలు పంపుడు. ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ టెలిటెక్నాలజీ(Regd.& Recognised) ఇర్విను పేట, రాజమండ్రి—2.

ఆంధ్ర యూనివర్శిటీ కాలేజీలు, వాల్తేరు

నోటిఫికేషన్

ఆంధ్ర యూనివర్శిటీ కాలేజీలలో గల వివిధ కోర్సులయందు ప్రవేశములకై దరఖాస్తులు ప్రిన్సిపాల్ వారిచే సక్రమము చేయబడిన నిర్ణీత ప్రింటెడ్ దరఖాస్తు ఫారములలోనే 25—6—1966 తేదీనగాని లేక అంతకుముందుగా గాని దాఖలు చేయువలెను చదువదలచిన ఒక్కొక్క కోర్సునకు వేర్వేరు దరఖాస్తు ఫారములు ఉపయోగించవలెను

వాల్తేరునందలి ఆంధ్రా యూనివర్శిటీ కాలేజీలలోగల (యీ క్రింద తెలుపబడిన) వివిధ కోర్సులలో ప్రవేశము పొందుటకు కావలసిన దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్‌ల కొరకు అర్జీలను ప్రిన్సిపాల్, యూనివర్శిటీ కాలేజీలు, వాల్తేరు వారికి మాత్రమే పంపవలెను, సదరు అర్జీతో దరఖాస్తుదారుడు (i) 10"x4" పరిమాణములగల స్వంత అడ్రసు, 20 పైసలు పోస్టల్ స్టాంపులుగల కవరున్నూ, (ii) ప్రిన్సిపాల్, ఏ. యు., కాలేజీస్, వాల్తేరు (వారి ఆఫీసు హోదాలో మాత్రమే పంపవలెనుగాని పేరునకు పంపగూడదు) వారికి చెల్లించునట్లు రు. 1/— (ఒక రూపాయి మాత్రమే) విలువగల ఇండియన్ పోస్టల్ ఆర్డరు, వాల్తేర్ పోస్టాఫీసులో చెల్లింపబడునట్లుగా ఒక్కొక్క దరఖాస్తు ఫారముయొక్క విలువక్రింద, జతపర్చి పంపవలెను. ఈ పోస్టల్ ఆర్డరు 1966 మే 1—వ తేదీకి ముందుగా తీసియుండరాదు. మరియు ఆ ఆర్డరుమీద తేదీలు దిద్దియుండ కూడదు. తమ అర్జీలో అభ్యర్థులు తాము యే కోర్సునందు ప్రవేశింప గోరుచున్నారో స్పష్టముగా వ్రాసివంపవలెను.

పైన తెల్పిన రెండు ఎన్‌క్లోషర్లు లేకుండా పంపిన అర్జీలు గమనింపబడవు. అనగా : (1) స్టాంపులు అంటించిన స్వంత అడ్రసు గల కవరు.

(2) దరఖాస్తు ఫారము ఖరీదు (ఒక రూపాయి పోస్టల్ ఆర్డరు.)

వాల్తేరు, ఆంధ్ర యూనివర్శిటీ కాలేజీలలో చదువుటకు గల కోర్సుల వివరము :

1. ఇంజనీరింగ్ : (i) 5 సంవత్సరముల ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ (ii) సివిల్ ఇంజనీరింగులో మూడు ఏండ్ల డిగ్రీ కోర్సు (iii) సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్ కోర్సులలో ఎం. ఇ. కోర్సు.
2. టెక్నాలజీ : (i) 5 యేండ్ల ఇంటిగ్రేటెడ్ బి.టెక్ కెమికల్ ఇంజనీరింగ్ (ii) ఎం. టెక్.
3. ఫార్మసీ : (i) 4 యేండ్ల ఇంటిగ్రేటెడ్ బి.ఫార్మ్ (ii) ఎం.ఫార్మ్.
4. లా : (i) బి.ఎల్. (ii) ఎం. ఎల్.
5. కామర్స్ : (i) ఎం. కామ్. (ii) ఎం. బి. ఎ. (మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్)
6. ఆర్ట్స్ : ఎం. ఏ. డిగ్రీ ఈ క్రింది కోర్సులలో కలదు:
(i) లెక్కలు (ii) ఫిలాసఫీ (iii) హిస్టరీ (iv) ఏన్‌షియంట్ ఇండియన్ హిస్టరీ &ఆర్కియాలజీ (v) పొలిటిక్స్ (vi) పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (vii) ఎకనమిక్స్ (viii) ఇంగ్లీషు భాష & సాహిత్యము (ix) సంస్కృత భాష & సాహిత్యము (x) తెలుగు భాష & సాహిత్యము (xi) హిందీభాష & సాహిత్యము (xii) సోషల్‌వర్క్ (xiii) సోషియాలజీ(xiv) అంత్రోపాలజీ (xv) అప్లయిడ్ ఎకనమిక్స్.
7. సైన్సెస్ : ఈ క్రింది బ్రాంచీలలో ఎం.ఎస్‌సి. డిగ్రీ. (i) అప్లయిడ్ మేథమాటిక్స్ (ii) ఫిజిక్స్(iii) న్యూక్లియర్ ఫిజిక్స్ (iv) కెమిస్ట్రీ (ఆర్గానిక్, ఇనార్గానిక్, ఫిజికల్, అనలిటికల్, న్యూక్లియర్ కెమిస్ట్రీలయందు స్పెషలైజేషన్) (v) బాటనీ (vi) జువాలజీ(vii) జియాలజీ (viii) స్టాటిస్టిక్స్. (ix) వోర్ డ్రెసింగ్
ఎం. ఎస్‌సి. టెక్‌డిగ్రీ: ఈ క్రింది సబ్జక్టులలో (i) అప్లయిడ్ ఫిజిక్స్ (ii) జియో ఫిజిక్స్(iii) మినియోలాజీ & జియోగ్రఫీ (iv) అప్లయిడ్ జియాలజీ,
8. పోస్ట్ గ్రాడ్యుయేట్ : టో అనరేషన్ మరియురూరల్‌స్టడీస్‌లలోడిప్లొమాకోర్సు
9. ఈ క్రింది సబ్జక్టులలో డిప్లొమా కోర్సులు : (i) లైబ్రేరియన్ షిప్, (ii) హిందీ, (పార్ట్‌టైమ్ కోర్సు), (iii) ఫ్లైరైటింగ్ (పార్ట్ టైమ్ కోర్సు), (iv) ఫ్లైడ్రెస్సర్ (పార్ట్ టైమ్‌కోర్సు), (v) అక్టింగ్ (పార్ట్ టైమ్ కోర్సు).

అర్. రామనాథం,
ప్రిన్సిపాల్,
ఆంధ్రా యూనివర్శిటీ కాలేజ్, వాల్తేరు.

రంగరాయ మెడికల్ కాలేజి.
కాకినాడ-3. (ఎ. పి.)

1966—67 విద్యా సంవత్సరమునందు రంగరాయ మెడికల్ కాలేజి, కాకినాడ—3 యందుండు సమస్త సీట్లకు ఫార్మసీకోర్సుకు తప్ప మిగిలిన పాలిటెక్నిక్ కోర్సులందు ఉన్నత పాలిటెక్నిక్ వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. రు. 2—50 మనియార్డరు ద్వారా ప్రిన్సిపాల్, రంగరాయ మెడికల్ కాలేజి, కాకినాడ—3వారికి, పంపినవారికి, ప్రిన్సిపాల్ వారి ఆఫీసునందు తేది 25—6—1966 నుండి 8—7—1966 తేదీలకు జరిపి చెయబడును. ఎం. ఇ. కూపనులో అడ్రసు పెద్ద అక్షరములతో వ్రాయవలెను.

కనిష్ఠ ప్రవేశార్హతలు : సైన్సు సబ్జక్టులలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలయు పుండవలెను. లేదా దానికి సమానమైన పరీక్ష కావలెను. ఎస్. ఎస్. ఎల్. సి. లో గాని లేక పి. యు. సి. లోగాని సైన్సు సబ్జక్టులలో 50%కు పైన మార్కులు వచ్చినవారే దరఖాస్తు చేయవలెను. భర్తీ చేసిన దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరుతేదీ 11—7—1966.

ప్రిన్సిపాల్.

ఒంగోలు మునిసిపాలిటీ
ప్రకటన

1966—67 సం.లకు ప్రిటింగు పనులకుగాను సీలువేసిన టెండర్లు ఈ దిగువ నంత కమువేసిన వారివేగాని, వారి అనుమతి పొందిన వారివేగాని తేది 29—6—66 సాయంత్రము 4—00 గంటలవరకు తీసుకొనబడి, ఆ రోజు నే 4—30 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షమున తెరువబడును. వివరములు, టెండరు కండిషనులు మొ. ఆఫీసు పనివేళు వేళలలో తెలుసుకొనవచ్చును. ధరావత్తు రు. 100—00.

మునిసిపల్ ఆఫీసు, ఒంగోలు. తేది: 10-6-66 } కె రామనాథం, సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసరు

విద్యా విషయము

ది సర్కార్స్ పాలిటెక్నిక్, పువిలిపట్టం—2. (స్వాధీనం : 1956)

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారి సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలకు శ్రేష్ఠమైన శిక్షణ ఇచ్చుచున్న ప్రసిద్ధ సాంకేతికకాలేజి, కనిష్ఠార్హత ఎస్. ఎస్. ఎల్.సి. ప్లస్ VII Form ఫెయిల్ అయి నవారును. కోర్సు 2 సం.లు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి P.W.D. హైవేస్, జిల్లా పరిషత్తు, పంచాయతి, మ్యునిసిపల్, పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటులలో 125శ. పై ఉద్యోగములు లభించగలవు. 5 సం.లు తర్వాత గవర్నమెంటు L. C. E., L. M. E., L. E. E. పరీక్షలకు పైచదువుగా హాజరగుటకు గవర్నమెంటువారు అనుమతి ఇచ్చియున్నారు. గొప్ప విద్యార్హతలు గల అనుభవశాలులైన ఇంజనీర్చేతనడింపంచబడుచూ రాష్ట్రమంతటిలో హెచ్చు ఫలితములు, ఫస్టు క్లాసులు పొందుటకు ప్రశ్యాతిగాంచిన సంస్థ. ప్రాస్పెక్టసు&అప్లికేషను ఫారం ఒకరూపాయి, N. T. జ్ఞానప్రకాశం, M.E., A.M.I.E. ప్రిన్సిపాల్.

విద్యా విషయము

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, పువిలిపట్టం
రిజిష్టర్డు—స్థాపితము 1955 - పి.బి.33

కేంద్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముచే B. E. డిగ్రీకు సమానముగా రికగ్నైజుయిజు కాబడిన A.M.I.E. పరీక్షలకు శ్రేష్ఠమైన కోర్సులు కలవు. హయ్యర్ సెకండరీ ప్యాసు అయిన వారికి, P. U. C. చదివినవారికి B.Sc (1st year) I. C. E., L.M.E. ప్యాసుఅయిన వారికి B.A., B.Sc. చదివినవారికి ప్రత్యేక కోర్సులు కలవు. A.M.I.E. సంస్థ లన్నింటికన్న హెచ్చు పరీక్ష ఫలితములు. ప్రాస్పెక్టస్, అప్లికేషను కొరకు ప్రిన్సిపాల్‌గారికి రు. 1—50పైసలు M.O. పంపవలయును. పునః ప్రారంభము27-6-66

మహారాజా అలక నారాయణ సొసైటీ అఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సు
విజయనగరం

వేలం నోటీసు

తూర్పు గోదావరి జిల్లాలో, కోటిపల్లి, పిఠాపురం, చింతలపాలెం గ్రామములలో యున్న మహారాజా అలక నారాయణ సొసైటి అఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సు విజయనగరంవారి ఈ దిగువ షెడ్యూలులో వివరింపబడిన వేలం వాటా లంకల నాణ్యాన్యపంనిటీలు, ఒక సంవత్సరమునకు, ఫసలి 1376 కి 1966 వ సం. జూలై నెల 5వ తేదీ నన్నీ, ఆ తదుపరి తేదీలయన్ను, ఉదయం 11 గంటలకు కోటిపల్లిలో పి. డబ్ల్యు. డి. ఇన్‌స్పెక్షను బంగళాలో బహిరంగంగా వేలం వేయబడును.

షెడ్యూలు

(1) కోటిపల్లి గ్రూపు లంకలు:—
1. పెరుగులంక, 2. పులగుల్లంక 3. వేలపులంక 4. కడుపులేలంక 5. తగాయిదా లంక, 6. కొడ్డలంక 7. ముత్యాలమ్మలంక.

(2) పిఠాపురం గ్రూపు లంకలు:—
8. కడుపులేలంక 9. "పి" పాయింటు లంక 10. ఉత్తరపు లంకపలంక 11. కొడ్డలంక 12. మల్లిపుడిపలంక 13. చింతలపలంక బాదుపలంక.

2. వేలం షరతులున్ను, వేలంకుయున్న ప్రతుల యొక్క వివరములున్ను కోటిపల్లి లంకల మేనేజరు ఆఫీసులోనున్ను, మహారాజా అలక నారాయణ సొసైటి అఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సు, విజయనగరం వారి ఆఫీసులో నున్ను తెలిసికొనవచ్చును.

(సం.) డా. స్వామిజ్ఞానానంద,
హానరరీ సెక్రటరీ,
పోర్టు, విజయనగరం. 27—3—66

ప్రభుత్వోద్యోగులకు నిత్యావసర వస్తువుల సప్లయి

చౌక డిపోలద్వారా అందజేయడానికి ప్రభుత్వం యోచన : శ్రీ శచీంద్రచౌధురి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 19 :

చౌక దుకాణాల ద్వారా ప్రభుత్వోద్యోగులకు నిత్యావసర వస్తువులు సప్లయి చేసే విషయం కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో కలదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ శచీంద్ర చౌధురి నిన్న సాయంకాలం ఇక్కడ తెలియజేశారు

కేంద్ర ఆర్థికమంత్రి ఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, తమకు సప్లయి చేసిన నిత్యావసరవస్తువులను పబ్లికేటర్లకు పంపిణీచేసే బాధ్యత స్వీకరించవలసిందిగా ఉద్యోగుల సంఘాలను తాను కోరుతున్నానని చెప్పారు.

ఈ స్టోర్సులను నడపడానికి తగిన సిబ్బంది ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు. ఈ స్టోర్సుల నిర్వహణకు ఉద్యోగుల సంఘాలు సూచించిన వ్యక్తుల సేవలను వినియోగించడానికి కూడా తాను సిద్ధంగా వున్నానని ఆయన చెప్పారు. ప్రభుత్వ విక్రయశాల తెరవడం ద్వారా నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో పెట్టగలమని ప్రభుత్వం ఆశిస్తున్నదని ఆయన అన్నారు.

నిత్యావసర వస్తువుల సేకరణకు అవసరమైన యంత్రాంగం ప్రభుత్వానికి కలదని, అన్నిస్థాయిలలో ఉత్పత్తి పెంపుదలకు కృషి జరగగలదని ఆయన తెలిపారు.

ధరలు పెంపకుండా వర్తకులను ప్రేరేపించేందుకు ప్రభుత్వం ఏమిచర్యలు తీసుకొనవలపెట్టిందని ఒక విలేకరి ప్రశ్నించగా, దేశ శ్రేయస్సుదృష్ట్యా ఇచ్చిన పిలుపును వర్తకులు అందుకొనగలరనడంలో తమకుసంపూర్ణ విశ్వాసం, ఆశాభావం కలదన్నారు. తప్పుచేసే వర్తకులను శిక్షించేందుకు రాష్ట్రప్రభుత్వాలకు తగు అధికారం ఇవ్వడానికి నిత్యావసర వస్తువులచట్టం క్రింద ప్రభుత్వానికి తగు అధికారాలు కలవని ఆయన చెప్పారు.

మొదటి పంటకు కంట్రోలుధరకు ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని, మొదటిపంట అవసరాలు తీర్చేందుకు అవసరమైన కోటా ప్రభుత్వంవద్ద కలదని ఆయన తెలిపారు.

రూపాయి మూరకు విలువ తగ్గింపువల్ల ఇతర దేశాలకు ఎగుమతులు పెంపొందగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం ఇతరదేశాలకు భారత్ 800 కోట్ల రూపాయల విలువగల వస్తువులు ఎగుమతి చేస్తున్నది.

ప్రణాళికాసంఘం ప్రస్తుత ప్రణాళిక పరిమాణాన్ని రూపొందించే కార్యక్రమంలో నిమగ్నమై వున్నదని శ్రీ శచీంద్రచౌధురి చెప్పారు.

—:o:—

విదేశాలకు పంపే ఉత్తరాలు

పోస్టల్ ఫారీల పెంపు

న్యూఢిల్లీ, జూన్ 18 : రూపాయిమీరకం విలువ తగ్గింపును పురస్కరించుకుని 1966 జూన్ 20 వ తేదీనుంచి విదేశాలకు పంపే పోస్టుకార్డులు, ఏరోగ్రామ్‌లకు పోస్టేజి—ఎంబిక్ సర్‌ఛార్జీలను కేంద్రప్రభుత్వం సవరించింది.

ఏరోగ్రామ్‌కు ఖర్చు ప్రస్తుతం 55 పైసలుకాగా, దానిని 65 పైసలకు పెంచారు. పాకిస్తాన్, సింహళం, నేపాల్‌లకు పంపే ఉత్తరాలకు మాత్రం ఎలాంటి మార్పులేదు.

అఫ్ఘనిస్తాన్, బర్మాలకుపంపే పోస్టు కార్డులకు పోస్టేజి—ఎంబిక్ సర్‌ఛార్జి, ప్రస్తుతం 30 పైసలు వుండగా దానిని 35 పైసలకు పెంచారు. ఈ దేశాలకుపంపే ఏరోగ్రామ్‌లకు ప్రస్తుతం 35 పైసలు ఖర్చుఅవుతే, దానిని 45 పైసలకు పెంచారు.

మిగిలిన దేశాలకు పోస్టుకార్డు ప్రస్తుతం 45 పైసలు వుండగా, దానిని 60 పైసలకు పెంచారు.

విద్యా విషయము

శ్రీ బి. ఆర్. అంబేద్కర్ మెమోరియల్ కాలేజి ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు గౌనివరం, తాడేపల్లిగూడెం తా. వ.గో.జిల్లా

పై సుదుపారించిన స్కూలు శాంతేతిక విద్యా డైరెక్టరు వారిచే రికగ్నైజుయిజు కాబడినది.

ఈ స్కూలునందు నేర్పబడుచున్న కోర్సుల వివరములు :—

1. వీవింగ్ అండ్ అగ్రికల్చర్—2సం.
2. స్పిన్నింగ్‌అండ్‌ఎంప్లాయిమెంటు—2సం.
3. కాస్మెటాలజీ అండ్ బ్యూటీ మేకింగ్—3సం.
4. షీట్‌మెటల్ అండ్ అగ్రికల్చర్‌ఇంప్లిమెంట్సు—2 సం.

విద్యార్హతలు—5వతరగతిపై బడిS.S.L.C. వరకు చదువుకున్న విద్యార్థి విద్యార్థులకు ప్రవేశము దొరుకును.వీవింగ్ అండ్ అగ్రికల్చర్ కోర్సునందు ప్రవేశము పొందువారు 8 వ తరగతి పాస్ అయియుండవలెను. పై కోర్సులనుగూర్చి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ నొసగం జరుగును. ప్రవేశము కోరువారు స్వయముగాగాని ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారాగాని పూర్తి వివరములు తెలుసుకొనవచ్చును. శిక్షణ కోరు యువతి యువకులు వేరు వేరు ఉచిత భోజన సదుపాయములు గలవు. జూన్ నెల ఆఖరువరకు ప్రవేశము కోరబడును.

పై కోర్సులందు శిక్షణపొందుటకు ఉపాధ్యాయులచే ధరఖాస్తులు కోరబడును.

మేనేజర్ అండ్ కరస్పాండెంట్

నాగార్జునసాగర్‌కు కేంద్రం సహాయం

—శ్రీ శచీంద్రచౌధురి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19 : నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 170 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం సత్వరంగా అందజేయడానికి కేంద్ర ప్రభుత్వం శాయశక్తులా కృషిచేయగలదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌధురి హామీ ఇచ్చారు.

శ్రీ చౌధురి పత్

చైనా నాయకత్వంలో మార్పులు తథ్యమట

చౌ ఎన్-లైకి అధ్యక్షపదవి. సియాంపింగ్‌కు ప్రధాని పదవి లభించే సూచన

బెర్లిన్, జూన్ 19 :

కమ్యూనిస్టు చైనా నాయకత్వంలో పెద్దఎత్తున మార్పులు జరిగే సూచనలు ఎక్కువగా కన్పిస్తున్నాయని తూర్పు ఐరోపా దౌత్యవర్గాలవారు ఇక్కడ తెలియజేశారు.

ప్రస్తుతం చైనా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడుగావున్న మావో సెటుంగ్, ఆ పదవి బాధ్యతలు ఎరబట్టిన గౌరవాధ్యక్ష పదవిని చేబట్టవచ్చునట. చైనా అధ్యక్షుడు లీషావోచీ పార్టీ అధ్యక్షుడు గాను, ప్రధాని చౌ—ఎన్—లై చైనా అధ్యక్షుడి గను వియమించబడే అవకాశాలు కన్పిస్తున్నాయి. చైనా ప్రధానిగా టెంగ్‌సియావోపింగ్‌ను నియమించగలరని కూడా భావిస్తున్నారు.

ఎవరెవరికి ఏ పదవిని యివ్వాలో చైనా కమ్యూనిస్టువాయకులు ఇదివరకే నిర్ణయించారని, అయితే ప్రస్తుతానికి ఆ నిర్ణయాలను "అత్యంత రహస్యంగా" వుంచుతున్నారని దౌత్య వర్గాలవారు చెప్పారు.

పునర్వ్యవస్థీకరణ పథకాలు ఎలా వున్నప్పటికీ, ప్రస్తుత నాయకత్వమే అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకొని వుంటుందని వారు అంటున్నారు.

విజ్ఞాత్మకమైన వార్తలను తయారు చేయడానికి మావోసెటుంగ్ ఉద్యమాన్ని ప్రారంభించినప్పటికీ, రెండవతరం నాయకులు ఇంకా శిక్షణ దశలోనే వున్నారు. అందుచేత ఇక ముందుకూడా పెద్దపెటిరం రాజనీతిజ్ఞులే పూర్తిగా అధికారంలో వుంటారు.

మావోసెటుంగ్ చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్ష పదవి నుంచి వైదొలగి, గౌరవ అధ్యక్షునిగా మాత్రమే వుండగలరని, తన జీవిత కాలంలో ఆధికారం శాంతియుతంగా క్రమబద్ధంగా బదలాయింపు కావాలని ఆయన వాంఛించడమే ఇందుకు కారణమని దౌత్య వర్గాలవారు పేర్కొన్నారు.

కమ్యూనిస్టుపార్టీ అధ్యక్ష పదవిలో మావో వున్నా లేకపోయినా, చైనా ముఖ్యనాయకునిగా ప్రజలలో ఆయనకు మంచిస్థానం ఇదివరకే లభించింది. అందుచేత ఆయన వైదొలగడం వల్ల దేశంలో తీవ్రమైన చిక్కులు ఏవీ సంభవించకపోవచ్చు.

మావో సెటుంగ్ గౌరవాధ్యక్షపదవిని స్వీకరించిన తర్వాత పార్టీ అధ్యక్ష పదవిని లీ. కోపీ చేపట్టే అవకాశాలు వున్నాయి. కమ్యూనిస్టు చైనా ప్రముఖ సిద్ధాంత వేత్తలలో ఒకడైన తర్వాత చెప్పుకోదగిన వారిలో లీషావో ప్రముఖులుగా వస్తారు. అందుచేత మావోకు ఆయనే వారసుడు కావచ్చును.

లీషావో "మాస్కో మనిషి" గా చాలమంది భావిస్తారు. ఆయన కనక పార్టీ అధ్యక్ష పదవిని స్వీకరించినట్టయితే చైనా—రష్యా వివాదాన్ని అంతమొందించడానికి ప్రయత్నం జరగవచ్చు. కాని ఇది జరిగేలా కన్పించడంలేదు.

ఇదిలా వుండగా లీషావోస్థానే చైనా అధ్యక్షునిగా ప్రధాని చౌ—ఎన్—లై రావచ్చును. ఆరోగ్యంతో బాధపడుతున్న చౌ ఎన్—లై తన కాలాన్ని పూర్తిగా సంప్రదాయ సిద్ధమైన పనులకు, ఉత్సవాలకుమాత్రం పోజరు కావడానికి వినియోగిస్తారు. అయితే చౌ ఎన్—లై కి వారసుడు ఎవరు? అనే ప్రశ్న వినవస్తోంది.

సిద్ధాంత పరంగాటంలో మావోకు సహచరులుగా పేర్కొనదగినవారు ఆర్గురు మాత్రమే వున్నారు. వారిపేర్లిని: లీషావోచి, చౌఎన్‌లై, చూటే, లిన్‌పియావో, టెంగ్‌సియావోపింగ్, పెంగ్‌చెన్.

పెంగ్‌చెన్ ఇటీవల అపఖ్యాతి పాలయ్యారు. జాతీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడుగా వున్న చూటే వయస్సు 80 దాటింది. అందుచేత టెంగ్‌సియావోపింగ్ కొత్త ప్రధాని కాగల అవ

మిగతా 6 వ పేజీలో

ధరల అదుపుకు ప్రత్యేక సంస్థ

కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 19 : బ్రిటన్‌లో వున్నట్లుగానే భారతదేశంలోగూడ ధరలు, ఆదాయం పరిశీలించే జాతీయసంస్థను నెలకొల్పే విషయం కేంద్రం పరిశీలిస్తున్నది. ఈసంస్థ ధరలను అదుపులోవుంచి, ఆదాయాలను క్రమబద్ధంచేసే చర్యలను తీసుకొంటుంది.

బ్రిటన్‌లో పనిచేసే యిట్టి సంస్థను గూర్చి పరిశీలన జరగాలని పోయిన సంవత్సరం అప్పటి కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి ఉత్తర్వు చేశారు. అయితే యింతవరకు ప్రాథమిక పరిశీలన మాత్రమే జరిగింది.

బ్రిటన్‌లో ఆ సంస్థ అన్ని వస్తువుల ధరలపై అదుపుపెడ్తుంది. ఈ సంస్థ అనుమతి లేనిదే ఏ వస్తువుల ధరలు పెంచటానికి వీలులేదు.

ఇట్టి సంస్థనే భారతదేశంలోగూడ ఏర్పాటు చేయాలని నిపుణులు భావిస్తున్నారు.

కాంగో మాజీ విదేశాంగ మంత్రికి జైలు శిక్ష

లియోపోల్డ్ విల్లి, జూన్ 18—కాంగో అధ్యక్షుడు జోసెఫ్ మొబుటును హత్యచేయడానికి క్రిందటి నెలలో కుట్ర పన్నారన్న నేరారోపణపై మాజీ విదేశాంగ మంత్రి కమిటాటుకు ప్రత్యేక ట్రిబ్యునల్ నేడు పదేళ్ళ కఠిన కారాగారపు శిక్ష విధించింది.

విజయవాడలో ప్రధాని బస

లక్ష రూపాయల ఖర్చుతో పి. డబ్ల్యు. డి. బంగళా మరమ్మతు

విజయవాడ, జూన్ 19 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెల 25 వ తేదీన ఇక్కడికి వస్తున్నారు. ఇక్కడ వున్న సమయంలో శ్రీమతి ఇందిర బందరురోడ్డు ప్రక్కనవున్న పబ్లిక్ వర్క్స్ శాఖ రహదారి బంగళాలో బసచేస్తారు.

ప్రధాన మంత్రి స్థాయికి తగ్గట్లుగా పెంకుల కప్పుగల ఆ బంగళాను ఆధునిక వసతులతో సమకూరుస్తున్నారు. ఇందుకోసం దాదాపు లక్ష రూపాయలు వ్యయమైనట్లు తెలియవచ్చింది. బందరు రోడ్డుకు, బందరు కాల్వకు నడుమ నగల ఎకరం ప్రదేశంలో ఈ బంగళావుంది. ఎప్పటివరకు ఇంజనీర్లు, తదితర ఉన్నతాధికారులు మాత్రమే ఇందులో బస చేసేవారు.

ఇప్పుడు దానిరూపు పూర్తిగా మారిపోతోంది. ముందు అందమైన లోటను పెంచారు. తోట మధ్యలో చక్కటి బాటలను వేశారు. వెనుకవైపున గల కాల్వకు రాళ్ళు చప్పట్లు కట్టించారు. మెట్లు ఏర్పాట్లు చేశారు. లోపలికి ఇదివరకు ఒకటేదారి వుండేది. ఇప్పుడు రెండుగేట్లు అవతరించాయి. ఇవన్నీ రేకులతో వేసిన చిన్న నీళ్ళ కాంకు పోడో రేపో తయారౌతుంది. బంగళా పైకప్పున వున్న పాత పెంకు స్థానంలో కొత్త పెంకులు వేశారు. పాత దర్వాజాలు, కిటికీలు గోడవున్న పాలయ్యాయి. వాటికి బదులు స్ప్రింగ్ డోర్లు, అద్దాల కిటికీలు వచ్చాయి.

బంగళాలో మొత్తం నాలుగు పెద్ద గదులు వున్నాయి. ఇందులో ఒక దానిని శ్రీమతి ఇందిరకు బెడ్‌రూంగా కేటాయించారు. పడమర ప్రక్కగావున్న దానిని డ్రెస్సింగ్ రూంగామారుస్తున్నారు. దానిప్రక్కనే బాత్‌రూం వుంది. బాత్‌రూంలో "స్నోర్‌బాత్" ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలక్ట్రిక్ వాటర్ హీటర్‌లను అమరుస్తున్నారు. బాత్‌రూం అంతా పాలరాతిని పరుస్తున్నారు. డ్రెస్సింగ్ రూంలో అందమైన డ్రెస్సింగ్ టేబుల్ వుంటుంది. ఈ గదిలోనికి, స్నానాల గదిలోనికి ఉపయోగపడే విధంగా ఎంబర్ కండిషన్డ్ యంత్రాన్ని బిగిస్తున్నారు.

బెడ్‌రూంలో డన్‌లప్ పిల్లోల్ల పడకలు, కుషన్ చైర్లు, కుషన్ సోఫాలు వుంటాయి. ఈ గదిలోనికి ప్రత్యేకంగా మరొక ఎంబర్‌కండిషన్ యంత్రం వుంటుంది. దీనికి తూర్పు వైపున

మిగతా 6 వ పేజీలో

పి.డబ్ల్యు.డి. కార్మికుల కరువు భత్యం

ఇతర ప్రభుత్వోద్యోగులతో సమానంగా యివ్వాలని విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18 : పి.డబ్ల్యు.డి. వర్క్‌షాపులలో పనివారికి ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు కరువుభత్యంలో గల అంతరాలను తొలగించవలసిందని పి. డబ్ల్యు. వర్క్‌షాపుల పనివారి సంఘం అధ్యక్షులు శ్రీ వేడుల జగన్నాథరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ జె. నాగేశ్వరరావు పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ టి.వి. రావులకు ఒక విజ్ఞప్తిలో విన్నవించారు.

తాత్కాలికంగా నియమించబడిన కాపలాదారుల సర్వీసులు క్రమబద్ధంచేసే విషయంలోను, డ్రైవరులు క్లీనరుల జీతాలస్కేళ్లను 1965 జనవరి 1 వ తేదీన జారీ చేసిన ప్రభుత్వ ఉత్తరువు ప్రకారం పునర్వ్యవస్థీకరించటంలోను సంఘం, పి. డబ్ల్యు. శాఖకు జరిగిన ఒప్పందం అమలుచేయాలని కూడా ఈ విజ్ఞప్తిలో కోరారు.

ఇతర ప్రభుత్వ ఉద్యోగుల కరువుభత్యం బ్రహ్మానందరెడ్డి సంఘంచే నిర్ణయంపబడగా పి. డబ్ల్యు వర్క్‌షాపులలో పనివారి కరువుభత్యం చేరే ఒక దినపత్ర సంఘంచే స్థిరీకరింపబడిందనీ, ఆ తర్వాత కరువు భత్యం పునర్వ్యవస్థీకరణ విషయంలో వర్క్‌షాపు పనివారికి రాష్ట్రప్రభుత్వ చేతనాల సంఘం సిఫార్సులు వర్తింపచేయటం జరుగుతోందనీ ఈ విజ్ఞాపనలో తెలియజేశారు.

పెద్ద పట్టణాల్లో స్టేట్ బ్యాంకు అదనపు బ్రాంచీల ఏర్పాటు

తాడేపల్లిగూడెం సభలో అధికారి వెల్లడి

తాడేపల్లిగూడెం, జూన్ 19 :

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ప్రయోగాత్మక పథకంలో విజయవాడ, రాజమండ్రి వంటి పట్టణాలలో అదనపు బ్రాంచి కార్యాలయాలు నెలకొల్పే తలంపు వున్నట్టు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (హైదరాబాద్) కార్యదర్శి, కోశాధికారి అయిన శ్రీ టి. ఆర్. వరదాచారి ఇక్కడ ప్రకటించారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ శాఖ సిబ్బంది సమాఖ్య 3 వ వార్షికోత్సవానికి శ్రీ వరదాచారి ఈ నెల 12వ తేదీన ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తూ 1957లో స్టేట్ బ్యాంకు స్థాపన లగాయతు, బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య, జవాబుదారితో పరిపాలనా దక్షతతో సంతృప్తికరంగా పని చేయుచున్నందుకు యూనియన్‌ను అభినందించారు. బ్యాంకు వ్యాపారం, డిపాజిట్లు పెరగడంతో సిబ్బంది కూడా పెరిగిందని ఆయన అన్నారు. యూనియన్ సభ్యులు తెలియచేయదుచుకొను సాధక బాధకాలను తప్పక సద్భావంతో పరిశీలించ గలమని శ్రీ వరదాచారి హామీ ఇచ్చారు.

ఇక్కడ జిల్లా పరిషత్తు హయ్యర్ సెకండరీ స్కూల్ భవనంలో ఈ వార్షికోత్సవాలు జరిగాయి. అధ్యక్ష సంఘాధ్యక్షుడు, స్థానిక పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కోడే వెంకట్రావు స్వాగతం చెబుతూ బ్యాంకు ఉద్యోగుల సర్వీసు పద్ధతులు మెరుగు పరచాలని కోరారు.

పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వి. విమలాదేవి ప్రసంగిస్తూ బ్యాంకులను వెంటనే జాతీయం చేయువలెనని తీర్మానించవలసిందిగా ప్రతినిధులను కోరారు. రూపాయి విలువ తగ్గింపును ఆమె నిశితంగా విమర్శించారు.

ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ పరిశ్రమలకు బ్యాంకులు ఉపయోగపడాలని అన్నారు. గొప్ప గొప్ప పారిశ్రామికవేత్తల చేతులలో అధికారం ఉంచి, రిజర్వ్ బ్యాంకులోని కీలక యాజమాన్యమును పెట్టుబడి దారులకు ప్రభుత్వం అప్పగించుట సరియైనది కాదని శ్రీ విశ్వనాథం పేర్కొన్నారు. అధికారంలో ఉన్న పార్టీ, ప్రజాక్షేమం దృష్ట్యా ధనవంతులను ఆదుపులో ఉంచితే అవినీతి, లంచగొండితనం యింత విస్తృతంగా ఉండేవి కాదని శ్రీ విశ్వనాథం వివరించారు.

సభకు అధ్యక్షత వహించిన యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎల్. నరసింహం ప్రసంగిస్తూ ఆంధ్ర సర్కిల్‌కు చిత్తూరు, నెల్లూరులను కలుపుకోవాలనే తలంపుతో బొంబాయి పశ్చిమ యూనియన్ ఫెడరేషన్ ఉన్నతాధికారులతో మాట్లాడామని, త్వరలో ఆర్థిక మంత్రిని కలుసుకోనున్నామని తెలియజేశారు.

బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ రాజబహదూర్ గౌర్, శ్రీయుతులు ఎ. ఓ. మోహనరావు, ఆర్. జె. దస్వార్, రాజరత్నం, జి. సూర్యనారాయణ గారలు సందేశాలు పంపారు.

శ్రీయుతులు ఎం. వి. ఎస్. కవర్డ్, పురుషోత్తమలాల్ కేడియా, మాదాసు అప్పారావు, చలంపర్లి గున్నేశ్వరరావు గారలు ప్రసంగించారు. శ్రీ కొల్లిపర కోటేశ్వరరావును కూడా వేదికపైకి ఆహ్వానించారు.

కుమారి కె. రాజ్యలక్ష్మి, కె. సూర్యకుమారి భరతనాట్య ప్రదర్శన జరిగింది. 450 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మహాసభ 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు జరిగింది. 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు విషయ నిర్ణయ సభ జరిగింది. 14వ తేదీ శ్రీ హెచ్. సి. సర్కార్, 15వ తేదీన శ్రీ సి. వి. సుబ్బారావు గారలు ప్రసంగించారు.

యూనియన్ పేరును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్‌గా మార్పు చేశారు. తీవ్ర వాగ్వివాదానంతరం ప్రధాన కార్యాలయం విజయవాడలోనే ఉండడానికి ఏకగ్రీవంగా నిర్ణయించారు.

తీర్మానాలు

రూపాయి మారకం విలువ తగ్గింపు, యంత్రాలు ప్రవేశపెట్టడానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేశారు.

చిత్తూరు, నెల్లూరు జిల్లాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మద్రాసు సర్కిల్‌లో చేర్చడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని ఒక తీర్మానంలో పేర్కొన్నారు. ఈ రెండు జిల్లాలను హైదరాబాద్ సర్కిల్‌లోకి తీసుకు రావడానికి ఆందోళన జరపడానికి నిశ్చయించారు. ఈ ఆందోళనను బలపరచవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చీరాల పెంపుడల, బోనస్ కోసం ఉద్యమం నమస్సహించిందిగా అఖిలభారత సమాఖ్యను కోరుతూ తీర్మానించారు.

నూతన కార్యవర్గం

ఈ దిగువ వారు కార్యవర్గానికి ఎన్నికయ్యారు : గౌరవ అధ్యక్షులు : ఎస్. ఎల్. నరసింహం (అధ్యక్షుడు), పి. ఎస్. ఆర్. ఆంజనేయులు, పి. వి. ఎస్. ఎస్. శర్మ, కె. దుర్గారావు (ఉపాధ్యక్షులు), పి. వి. రాజ (ప్రధాన కార్యదర్శి), పి. టి. పద్మాభిరామన్ (కోశాధికారి), జి. కృష్ణమూర్తి, పి. లక్ష్మీనరసిమ్మయ్య, యు. ఎస్. రావు, టి. రామారావు, ఎస్. ఆర్. గుప్తా, టి. సూర్యనారాయణ, కె. గోపాలకృష్ణమూర్తి, పి. వి. రామారావు, టి. వి. ఎస్. శర్మ, యు. వి. ఎల్. శాస్త్రి, పద్మాకర్ ఫస్టిమ్యుల్, పి. వి. రాజ (సహాయ కార్యదర్శులు) మరి 16 మంది కార్యవర్గ సభ్యులు.

యువజన కాంగ్రెసు కృష్ణాజిల్లా. విజయవాడ పట్టణ కమిటీలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18 : ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు కన్వీనరు శ్రీ పి. గోవర్ధనరెడ్డి, ఈ క్రిందివారిని కృష్ణా జిల్లా యువజన కాంగ్రెసు కమిటీలో నియమించారు:

శ్రీ వసంత నాగేశ్వరరావు—కన్వీనర్, శ్రీ ఎస్. లక్ష్మణస్వామి, శ్రీ కె. సోమేశ్వరరావు—కార్యదర్శులు, శ్రీ పిన్నకోట వెంకటేశ్వరరావు, శ్రీ మండలి రామారావు ఇతర సభ్యులు.

బెజవాడ పట్టణానికి ఈ దిగువవారితో యువజన కాంగ్రెసు కమిటీ ఏర్పాటు చేశారు:

శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు—కన్వీనరు, శ్రీ ఆర్. మస్తానయ్య, శ్రీ బి. ప్రకాశరావు—జాయింటు కన్వీనరులు, శ్రీ కోట శంకరశర్మ—కన్వీనరు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18 : శ్రీ కె. గోపాలకృష్ణయ్యను, గుంటూరుజిల్లాలో రెండవ తరగతి మేజిస్ట్రేటుగా నియామకం చేశారు. శ్రీ ఎం.వి.ఎస్. ప్రసాదరావును ఆదిలాబాద్ జిల్లాలో మొదటి తరగతి మేజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీ కె.వి. నటరాజన్ ఐ.ఎ.ఎస్.ను కర్నూలు జిల్లా కలెక్టరుగా నియమించారు.

శ్రీ జి.ఆర్. నాయర్, ఐ.ఎ.ఎస్.ను విద్యాశాఖలో డిప్యూటీ కార్యదర్శిగా నియమించారు.

అడవుల లసిస్టెంటు కన్సర్వేటరు శ్రీ టి. రామచంద్రయ్యను బదిలీచేసి ప్రొద్దుటూరు డివిజనులో డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరుగా నియమించారు.

శ్రీ బి. రామారావును తాత్కాలికంగా అనంతపురం వాణిజ్య పన్నుల అధికారిగా నియమించారు.

శ్రీ పి. గోపాలకృష్ణను తాత్కాలికంగా కంభంమెట్టు (ఖమ్మం)లో వాణిజ్య పన్నుల అధికారిగా నియమించారు.

శ్రీ వి. సూర్యనారాయణను బదిలీచేసి, గుడ్లవల్లేరులో పశువుల టీబీ సైలెంట్ పథకం అధికారిగా నియమించారు.

డాక్టర్ కె. అంజలిరెడ్డిని కరీంనగర్‌లో ఎన్. ఎం.ఇ.పి. యూనిట్ హెల్త్ ఆఫీసరుగా నియమించారు.

డాక్టర్ కృష్ణారెడ్డిని చంద్రగిరి గ్రామీణ ఆరోగ్య కేంద్రం హెల్త్ ఆఫీసర్‌గా నియమించారు.

డాక్టర్ పి. గోపాలరావును వరంగల్లు మెడికల్ ఆఫీసర్‌గా నియమించారు.

డాక్టర్ ఎం. జె. లక్ష్మీకాంతంను హైదరాబాద్‌లో జలవర్ధకూర విస్తృత కార్యక్రమపు హెల్త్ ఆఫీసర్‌గా నియమించారు.

ఎన్నికల సంఘంలో భాళీ

(1 వ పేజీ తరువాయి)

న్నను కోల్పోయిందనీ, దీనిలో ఒకభావం ఏర్పడింది. అయితే, ఆ పోయిన ప్రతిష్ఠను తిరిగి సంపాదన చేసుకొనడం జరిగిందనీ, ఇందుకు శ్రీ సంజీవయ్యవారికి సాధనం అయ్యారనీ కొందరు అంటున్నారు.

శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్య కలసి పనిచేసేందుకుగాను కుదుర్చుకున్న ఒప్పందం మూలంగా శ్రీ సంజీవరెడ్డి అపజయంపొందినట్లు, శ్రీ సంజీవయ్యవర్గం విజయం సాధించినట్లు కొందరు భావించారు. కాని ఇట్లా అనడం సమంజసంగా కనిపించదని, శ్రీ సంజీవయ్యతో కుదుర్చుకున్న ఒప్పందంద్వారా శ్రీ సంజీవరెడ్డివారి ప్రస్తుత అనుయాయులు తమ పోయిన ప్రతిష్ఠను తిరిగి సముపార్జన చేసుకొనగలరనీ కొందరు అంటున్నారు.

ఢిల్లీలో అధికారపక్షం అభ్యర్థుల జాబితాను కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం ఒక్క మార్పుతో ఆమోదించడంతో శ్రీ సంజీవరెడ్డి అనుయాయులకు ప్రతిష్ఠారాహిత్యం ఏర్పడిందనీ, వారు తీసుకుపోయిన జాబితా ప్రస్తావనకూడా అంట రాకపోవటంతో వారి మనస్సులు చికాకైపోయినాయనీ, ఇప్పుడు ఈ లోపమైన అప్రతిష్ఠతో రాజధానిలో వారు ఎట్లా అడుగుపెట్టగలరా అని జనం అనుకుంటున్న సందర్భంలోనే వారిలోర్భన్నం పండించేందుకన్నట్లు శ్రీ సంజీవయ్యతో ఈ ఒప్పందం వారికి లభ్యమైందనీ ఇట్లా వారు తమ ప్రతిష్ఠను తిరిగిసంపాదించుకొనిజయోత్సాహంతో రాజధానిలో అడుగుపెట్టారని అంటున్నారు.

శ్రీ సంజీవయ్య ఇప్పుడు, శ్రీ సంజీవరెడ్డికి వారి అనుయాయులకు ఈ విధంగా పోయిన ప్రతిష్ఠను సంపాదించుకొనడానికి ఉపకరణం కావటం, శ్రీ సంజీవరెడ్డికి ఇట్టి అవకాశం ఇచ్చినట్లు కలగడం జరిగిందని, భావించక తప్పదుకూడా అంటున్నారు.

శ్రీ సంజీవయ్య ఇట్లా ఒక పక్షంలో చేరి పోటుకత్తా, తిటస్థంగా ఉండి వున్నట్లయితే, ఎంతో బాగుండి ఉండేదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తున్న వారుకూడా లేకపోలేదు. ఏమైనా ఈ ఒప్పందం మూలంగా రాష్ట్ర రాజకీయాలలో ఎటువంటి పరిణామాలు ఉద్భవిస్తాయో అని ఒక కాంగ్రెసువారేకాక, ఇతరులు కూడా అడిగేస్తున్నారు.

కస్టమ్స్, తదితర పన్ను విధానాల సూక్ష్మీకరణ

ఆర్థికమంత్రి శచీంద్ర చౌధురీ వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూన్ 19 :

కస్టమ్స్, తదితర పన్ను విధానాలను సూక్ష్మీకరించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌధురి, ఇక్కడ కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ సలహా మండలి 11 వ సమావేశాన్ని ప్రారంభిస్తూ తెలియజేశారు

రూపాయి మారకం విలువ తగ్గించిన దరిమిలా ఉత్పన్నమైన సమస్యలను ఎదుర్కొనే బాధ్యతను ప్రభుత్వంతో పంచుకొనడానికి పరిశ్రమలు, వర్తకులు యజమానులు సంసిద్ధత తెల్పినందుకు ఆర్థిక మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.

భారత వర్తక పారిశ్రామిక సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ రమణ్‌భాయ్ అమిన్ మాట్లాడుతూ, రూపాయి మారకం విలువ తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాన్ని పూర్తిగా వినియోగించుకుని పనుత్పత్తిని అధికం చెయ్యటంలో సంపూర్ణంగా సహకరించగలమని తమ సమాఖ్య తరపున హామీ ఇచ్చారు.

శ్రీ బి. డి. సామాని ప్రసంగిస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవం చేసే దిశలో ఒకటిగా కస్టమ్స్ షెడ్యూళ్లను పునఃపరిశీలించాలని సూచించారు. సంప్రదాయేతర ఎగుమతులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని కూడా ఆయన సూచించారు.

కస్టమ్స్ విధానాలను గూర్చి, జాప్యాలను గూర్చి, దిగుమతిదారులు, ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి సవివరంగా చర్చ జరిగింది. సెంట్రల్ ఎక్సైజ్ శాఖ ఎదుర్కొంటున్న సమస్యల కూడా సమావేశంలో చర్చకు వచ్చాయి.

గూడ్స్‌తో ఎక్స్‌ప్రెస్ ఢీ

(1వ పేజీ తరువాయి)

పట్టాలతప్పినట్లు తెలియవచ్చింది.

ప్రమాదం వార్త అందగానే సహాయక చర్యలకై లజ్కీర్, జ్ఞపూర్‌లనుంచిలోకోపురాయి రైలు బండ్లు బయలుదేరి వెళ్లాయి.

ఉదయం కంభపుష్పిస్థానంగా ఇబ్బంది కలిగినా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి.

రాష్ట్రపతి సంతాపం

న్యూఢిల్లీ, జూన్ 19 : అయ్యరాబాద్ జరిగిన అహ్మదాబాద్—ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంవల్ల తమ విచారాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్రపతి రాధాకృష్ణన్, రైల్వేశాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌కు సందేశాలు పంపించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తమ సానుభూతిని తెలియజేస్తూ దీనా బంధువు రైల్వే జనరల్ మేనేజర్‌కు వారు కోరారు.

పి. వి. జి రాజుతో సంజీవయ్య చర్చలు

(1వ పేజీ తరువాయి)

హర్షి చదగినవే అన్నారు.

శ్రీ పి వి జి రాజు వాఖ్య

హైదరాబాద్, జూన్ 19 : కేంద్ర మంత్రులు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్య గారలు జాతీయ, రాష్ట్ర స్థాయిలో కలసి పనిచేయాలని నిర్ణయించుకోవడం "మంచిదని" రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ పి. వి. జి. రాజు పేర్కొన్నారు.

శ్రీ రాజు "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ, శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్యగారలు నేటి ఉదయం తమను కలుసుకొని కొంతసేపు సంభాషణలు జరిపారని, ఈ నిర్ణయం మంచిదని శ్రీ సంజీవయ్యకు తాను చెప్పానని, తాను ఇలా చెప్పినందుకు శ్రీ సంజీవయ్య సంతోషించారని అన్నారు.

అయితే కేంద్రస్థాయిలో శ్రీ సంజీవరెడ్డిని, రాష్ట్రస్థాయిలో శ్రీ బ్రహ్మానందరెడ్డిని బలపరచాలన్న తమ నిర్ణయంలో ఎట్టి మార్పు లేదని, కేంద్ర రవాణామంత్రికీ, రాష్ట్ర ముఖ్యమంత్రికీ మధ్య విబేదాలు ప్రధానాంశాలపై కొనసాగవనీ, తన నైతికతలో మార్పు వుండదని అడుగు అన్నారు.

రెండేళ్ళక్రితం తాను చండీఘర్‌వద్ద కార్ల ప్రమాదానికి గురియై ఆసుపత్రిలో వున్నప్పుడు శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్య గారలు ఎప్పుడు తమను చూశారని, గత జనవరిలో ఢిల్లీలో తాను ఈ ఇద్దరు నాయకులను కలుసుకున్నానని శ్రీ రాజు తెలిపారు.

సోషలిజంపట్ల ప్రధానంగా విశ్వాసం కలిగివుండి, ప్రజాసేవకులుగా మంచిపేరు పొందినవారిని తానెరుగుదు, పార్లమెంటుకు అభ్యర్థులుగా సిఫార్సు చేయాలన్నది ప్రదేశ్ పార్లమెంటు సంఘం సభ్యులుగా తన ప్రధాన లక్ష్యమని అయన చెప్పారు.

అలాగే పార్టీపరంగా ఏర్పడిన ఖాళీలో ప్రదేశ్ ఎన్నికల సంఘంలో 11 వ స్థానాన్ని భర్తీ చేయవలసి వుందనీ, అయితే ఈ స్థానానికి అని అభ్యర్థి ఎవరూ రెండు అయిన చెప్పారు.

సబ్బుల ధరలు

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్

తమ సబ్బులు మరియు వాషింగ్ పౌడర్ల ధరలు

పెంచింపబడ లేదని

ఈ ప్రకటనద్వారా తెలియజేయుచున్నారు.

చిల్లర విక్రయదారుల వద్ద కంపెనీవారి ధరల పట్టీ వాడుకదారుల ఎరుక నిమిత్తం సిద్ధముగా ఉండగలదు.

MGB

ఎం. జి. బ్రదర్స్ లారీ సర్వీస్,

(హెడ్ ఆఫీసు : ఎమ్మిగనూరు)

తమ పార్సిల్ బుకింగ్ ఆఫీసులను

1. [illegible] (ఆంధ్రప్రదేశ్) || 2. కృష్ణగిరి (మద్రాసు స్టేట్)

నందు తేదీ 7 జూన్ 1966 నాడు

తమకు ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు రాష్ట్రములయందు గల 109 ఆఫీసులు గాక అదనముగా ప్రారంభించితిమని ప్రకటించ మిక్కిలి సంతసించుచున్నారు.

మీ సహకారమును వినయపూర్వకంగా కోరుచున్నారు.



B.S.C. Quality Shoes

ఉత్పత్తిచేయువారు :
బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

మావులందు మంచిది
నడచుటకు మంచిది
మన్నుటలో మంచిది

విశాఖ జిల్లాలో ఆహార పరిస్థితి

ప్రభుత్వ ఉదాసీన వైఖరి : జిల్లా కాంగ్రెస్ హెచ్చరిక

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జూన్ 19—ఈ జిల్లాలో దినదినానికి దిగజారిపోతున్న ఆహార పరిస్థితిని ఈ నెల24వ తేదీనజిల్లా కాంగ్రెసు కార్యవర్గం తీరు చర్చించి—ఎన్నిపర్యాయములు తీర్మానము ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దృష్టికి తెలియ జేసినప్పటికీ, నేటివరకూ ఎట్టి చర్య ప్రభుత్వము తీసుకొనకపోవడం నిరసన తెలియజేస్తూ తీర్మానించారు.

వెంటనే త్రికోకుళం, విశాఖ పట్టణం, తూర్పు గోదావరి జిల్లాలను పో మండలముగా వెంటనే ఏర్పాటు చేయని ఎడల జిల్లా అంతటా ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి, సంక్షోభము, కలుగునని అందువల్ల ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని తీర్మానములో హెచ్చరించారు.

కుండపం కూలి అయిదుగురి మృతి

బెంగుళూరు, జూన్ 18 : గత రాత్రి కురిసిన భారీ వర్షాలతో ఒకచోట రాళ్ళతో కట్టిన కుండపంకూలి అయిదుగురు వ్యక్తులు మరణించారు. బక్కచ్చిని ప్రమాదస్థలిలో అనుక్షణాలలో చేర్చారు.

నీలమంగళంనుంచి కూలికోసం వచ్చిన కార్మికులు కుండపంలో నిద్రిస్తున్నారని, వరదలవల్ల పైకప్పు కూలిపోయిందని తెలుస్తోంది.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి: కొన్ని సమస్యలు

గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సమకూర్చడాన్ని గ్రామీణ విద్యుద్దీకరణం అంటున్నారు. విద్యుచ్ఛక్తివలన కలిగే సకలసౌకర్యాలను గ్రామాలకు సమకూర్చడం అని కూడా ఈ మాటకు అర్థం. ఇప్పుడు ఈ విద్యుచ్ఛక్తిని వ్యవసాయంలోను, గ్రామ పరిశ్రమలలోను అధికంగా వినియోగం చేయవలసి వుంది. ఇది ఒక్క వ్యవసాయదారులకు, ఎలక్ట్రికల్ ఇంజనీర్లకేగాక భారతదేశం ఆర్థిక వ్యవస్థ అంతకూడా పెద్ద సమస్య. భూమి మండి ఫలసాయాన్ని ఎక్కువగా సాధించడానికి విద్యుచ్ఛక్తిని ఎక్కువగా వినియోగం చేయవచ్చు. అంటే భూమి తాలూకు సహజ సంపదను సంపదగా రూపొందించడంలో ఈ శక్తి వ్యవసాయ కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పుకోవలసివుంది. కొంతమంది ఈ విద్యుచ్ఛక్తి గ్రామాలకు తీసుకొనిపోవడంవల్ల దేశంలో దారిద్ర్యాన్నే పూర్తిగా నివారించవచ్చునని కూడా అశ చేస్తున్నారు. దేశంనుండి ఆకలిని, నిరుద్యోగాన్ని పారద్రోలడానికి ఈ విద్యుచ్ఛక్తి ఉపకరణం కాగలదనుకుంటున్నారు.

గ్రామీణ విద్యుద్దీకరణం అన్నది ఒక్క ఆర్థిక సమస్య, ఇంజనీరింగ్ సమస్యమాత్రమే గాక, సామాజిక సమస్య, నైతిక సమస్య అని కూడా చెప్పబడుతున్నది. 1961 జనాభా లెక్కల ప్రకారం మన దేశంలో 5,66,947 గ్రామాలు వున్నాయి. వీనిలో మూడవ ప్రణాళిక అంతం అయ్యేనాటికి 43 వేల గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సమస్యలు కాగలదు. వాస్తవ ప్రణాళికలో మరో 66 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేస్తామనుకుంటున్నారు. గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సమస్యలు చేయడంలో ఒక పద్ధతి పెట్టుకున్నారు. ట్రాన్స్మిషన్ మార్గాలకు సమీపంలో వున్న సాంద్రతర అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతూ వున్న, ఇతరంగా త్వరితగతిని అభివృద్ధి చెందడానికి తగిన వసతులు వున్న గ్రామాలకు ముందు విద్యుచ్ఛక్తి సమకూర్చుస్తారు. గ్రామీణ విద్యుద్దీకరణంలో పాటించవలసిన ప్రధానాశాలు కొన్ని వున్నాయి. ఇందుకు మంచి వ్యవస్థ కార్యదక్షత, సారధ్యం, ఆర్థిక వనరులు, ఈ విద్యుచ్ఛక్తి రేట్లు ఇవి ఇచ్చట చాలా ముఖ్యమైన విషయాలు.

ఇప్పుడు గ్రామ సీమలలో విద్యుచ్ఛక్తి అధికంగా గొట్టపుబావులు లేక ట్యూబ్ వెల్స్‌కు వినియోగం అవుతున్నది. భారత దేశం భూమికి ఆకలి, దాహము రెండూ ఎక్కువ. ఈ భూమిపీద వ్యవసాయం చేస్తున్నప్పుడు అందుకోసం వర్షంపీద అధికంగా ఆధారపడి లాభంలేదు. ఆ పరిస్థితిని పాడ్యమైనంతవరకు సర్దుబాటు చేయడానికి ప్రయత్నం చేయవలసి వుంది. వ్యవసాయ రంగంలో స్వయంపోషకత్వాన్ని సాధించాలని పెట్టుకున్న ఈ సమయంలో ఇది చాలా ముఖ్యం. నిరుడు వర్షాలు పడలేదు. దేశంలో క్షామం ఏర్పినంతపని అయింది. ఆ క్రిందటి సంవత్సరం వర్షాలు బాగున్నాయి. పంటలు బాగా పండాయి. పోతే చైనా, పాకిస్తాన్‌లను దృష్టిలోపెట్టుకొని చూచినా మనం వర్షాలమీద ఆధారపడి వుండటం వలన లాభంలేదని విదితం అవుతుంది. ఈ కారణంచేతనే ప్రణాళిక పద్ధతిని గురించిన ఆలోచనలలో మార్పు సంభవించింది. వ్యవసాయాభివృద్ధికన్నా ప్రధానమైన విషయం ఇంకొకటి ఏమీ లేదన్న భావం ఏర్పడిపోయింది. ఇప్పుడు వ్యవసాయం యొక్క ప్రాధాన్యం ఏమిటో గుర్తింపబడింది. వ్యవసాయం అనగానే నీటివనర్లు పుష్కలంగా లేకుండా పని జరుగదు. ఇందుకు గొట్టపుబావి ఒక సమాధానం. దీనిని త్వరగా నిర్మించవచ్చు. త్వరగా వినియోగంలోనికి తీసుకు రావచ్చు. ఇక్కడే గ్రామీణ విద్యుద్దీకరణ యొక్క ప్రయోజనము, సార్థక్యము వున్నాయి.

గొట్టపు బావుల తర్వాత గ్రామాలలో విద్యుచ్ఛక్తి ఎక్కువగా వాడకం అయ్యేది గ్రామపరిశ్రమలలోను, కుటీర పరిశ్రమలలోను. ఇందువల్ల ఈ పరిశ్రమలలో ఉత్పత్తి పెరగడమే గాక గ్రామాలలో ఆదాయాలు పెంపొందుతుంది. భూమిమీదనే ఆధారపడి జీవించడం అనే పద్ధతి తగ్గి, జనం ఈ పరిశ్రమలలో చేరడం జరుగుతుంది. కార్మిక జనంలో కూడా నిరుద్యోగులు వుంటారు. వారికి గూడా, ఈ పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందినప్పుడు భుక్తికి లోటు లేనివిధంగా ఉద్యోగావకాశాలు పెంపుచెందుతాయి.

గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేయడము వలన ఇంకో సౌకర్యంకూడా కలుగుతుంది. అది రిఫ్రిజిరేషను. అంటే విద్యుచ్ఛక్తి సహాయంతో చలువ యంత్రంలో ఆయా సరుకులను నిల్వచేసివుంచవచ్చు. ఇందువల్ల రైతులకు తాము ఉత్పత్తి చేసిన సరుకులను వెంటనే అమ్ముకోవలసిన అవసరం తప్పిపోతుంది. గట్టి బేరసారాలు సాగించుకున్న తర్వాతనే ఆ సరుకులను అమ్ముకోవచ్చు. అప్పుడు రైతుకు మంచిధర గిట్టుబాటుకాగల అవకాశం ఏర్పడుతుంది. ఇప్పుడు పైన పేర్కొన్న విధంగానే గాక విద్యుచ్ఛక్తిని గ్రామాలలో ఇంకా అనేక విధాలుగా కూడా వాడుకోవచ్చు. ముఖ్యంగా ఇళ్లలో ఈ శక్తి అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. విద్యుచ్ఛక్తి వాడకాన్ని బట్టి వీ గ్రామంలో జీవనప్రమాణం ఎంత ఉన్నదీ కూడా తెలుసుకోవచ్చు. అంతేగాక గ్రామాలలో విద్యుచ్ఛక్తి వాడకం అధికం అవుతూవున్న కొద్దీ ఎరువుగా ఉపయోగపడే "పేడను" పిడకల క్రింద దుర్వ్యయం చెయ్యడం పూర్తిగా తగ్గిపోతుంది. కిరసనాయిలు అవసరంకూడా వుండదు. ఇట్లా విద్యుచ్ఛక్తి గనుక గ్రామాలకు సరఫరా అయినప్పుడు అమూల్యమైన విదేశీ ద్రవ్యం ఎంతో కలిసి వస్తుంది.

ఇప్పుడు ఇక్కడ ఒక్క ప్రశ్న ఉదయిస్తుంది. గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తే ఇంత లాభం వున్నప్పుడు ఆ పని త్వరితగతిని ఎందుకు కొనసాగడంలేదు? ఇక్కడ ప్రతిబంధకం ఏమిటి? ప్రతిబంధకాలున్నాయి. అవి రెండువిధాలుగావున్నాయి. వీనిలో ఒకటి ఖర్చుకు సంబంధించింది. రెండవది వ్యవస్థానికి సంబంధించింది.

భారత దేశంలో గ్రామాలు కొండలు పడ్డట్లుగా వుంటాయి. గ్రామానికి గ్రామానికి దూరం. పట్టణాలకు ఈ గ్రామాలు ఇంకా దూరంలో వుంటాయి. ఇటువంటి సందర్భంలో గ్రామాలకు విద్యుచ్ఛక్తి సమకూర్చడం ఖర్చుతో కూడిన పని అవుతున్నది.

ట్రాన్స్మిషన్ మార్గాలకు దరిదాపుల్లో వున్న గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలను సమకూర్చాలని పెట్టుకున్నా, గ్రామం 1 కి 30 వేల రూపాయలు ఖర్చు కాకుండా ఏ పని జరగదు. గ్రామాలలో విద్యుచ్ఛక్తి వాడకం పెద్దగా వుండదు గనుక ఈ గ్రామాలకు ఆశక్తి సమకూర్చడం చౌకగా జరిగే పనికాదు.

ఇక్కడ విద్యుచ్ఛక్తి ఏ రేటు ప్రకారం సమకూర్చాలన్న సమస్య ఇంకొకటి వుంది. గ్రామాలలోని వాడకం దార్లకు ఒకరేటు, ఇతరులైన వాడకందార్లకు ఇంకొక రేటు చొప్పునగాక, వారికి, వీరికి, అందరికీ ఒకేరేటు చొప్పున ఈ విద్యుచ్ఛక్తి సమకూర్చడం సాధ్యం కాదా? పోస్టల్ సర్వీసు వుంది. ఈ పోస్టల్ సర్వీసుకు, ఈ విద్యుచ్ఛక్తి సమకూర్చుకి లేదా ఏమన్నా వున్నదా? పోస్టల్ సర్వీసులో ఆరు పైసల పెట్టి కొన్న కార్డును, దేశంలో ఏమూలకైనా వెయ్యవచ్చు.

విద్యుచ్ఛక్తి రేట్ల నిర్ణయంలో రెండు ముఖ్యమైన సమస్యలను ఎదుర్కొనవలసి వున్నది. (1) విద్యుచ్ఛక్తికి సగటు ధర నిర్ణయించాలి. అంటే, దానిని ఎట్లా నిర్ణయించాలి? (2) ఆ సగటు ధర అంటూ ఒక సారినిర్ణయంఅయిందేననుకుందాము. అప్పుడు విద్యుచ్ఛక్తిని వాడకంచేసే వివిధ రకాల వినియోగదార్లకు దానిని ఏ యే ధరలకు అమ్మాలి? అక్కడ సగటు ధర అన్నది ఏమిటి? దానిని ఎట్లా నిర్ణయించాలి? ఈ సమస్యలు, ఈ ప్రశ్నలు అన్నీ "భారత దేశంలో విద్యుచ్ఛక్తి ధరలను నిర్ణయించే విధానము" అన్న పుస్తకంలో కూలంకషంగా చర్చింపబడినాయి. ఈ గ్రంథాన్ని శ్రీయుతులు పి. కే. ఉపాధ్యాయ, శర్వన్‌కుమార్‌లు రచించారు.

గ్రామాలకు సరఫరా చేయవలసిన విద్యుచ్ఛక్తి మొత్తము, దాని వినియోగము, తక్కువ గమకు, వివిధ రకాల వినియోగదారులలో పోల్చిచూస్తే, గ్రామాలకు సంబంధించినంత వరకు విద్యుచ్ఛక్తిధర విధిగా అధికంగా ఉంటుంది. గ్రామాల్లో విద్యుచ్ఛక్తిని వినియోగించే వారిపద్దనుంచి, ఈ శక్తిని సరఫరా చేయడానికి అయిన ఖర్చును రాబట్టాలి. అంటే, పరిస్థితి ఇంకా విషమిస్తుంది. ఇందుకు ఒకరకమైన సమాధానాన్ని శ్రీ ఉపాధ్యాయ, శ్రీ శర్వన్‌కుమార్‌లు పైనపేర్కొన్న గ్రంథంలో కుదిర్చారు. గ్రామాలలో గొట్టపు బావులకు విద్యుచ్ఛక్తిని సమకూర్చి చేయవలసి వుంది. ఆ విద్యుచ్ఛక్తిని అందుకోసం రలో సమయంలోకాక, మామూలు సమయాలల్లో సమకూర్చి చేసినప్పుడు వారి దగ్గరనుంచి "అన్నింగ్ కాస్ట్"ను వసూలుచేస్తే సరిపోతుంది అని వీరు అన్నారు.

కాని ఇది శాశ్వత సమాధానంకాదు. ఇందుకు పరిష్కారం ఏమిటో ఆలోచించవలసి వుంది. గ్రామాలలో విద్యుచ్ఛక్తి వాడకం అధికం కావాలి. ఆ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడానికి అయ్యేఖర్చులు తగ్గాలి. అదేవిధంగా పంపిణీ చార్జీలు కూడా కలిసిరావాలి. గ్రామాలలో చిన్నతరహా పరిశ్రమలను, రిఫ్రిజిరేటర్ పరిశ్రమను పెంపొందించగల్గితే, ఈ సమస్య చాలావరకు పరిష్కారం అవుతుంది. అంటే గ్రామాలలో విద్యుచ్ఛక్తి వాడకం అధికం అవుతుంది. ఈ వాడకాన్ని అధికం చేసేందుకు ప్రాంతీయ సహకారాలను స్థాపించి, వారిద్వారా గ్రామాలకు యంత్రాల మీద లైనవాటిని అరువు బేరం పద్ధతిని సమకూర్చవచ్చు. గ్రామాలలో యంత్రాలను ప్రవేశపెట్టడంవల్ల కూడా విద్యుత్ వినియోగం అధికం కాగల సావకాశం వుంది. విద్యుచ్ఛక్తిని చౌకగా ఉత్పత్తి చేయడానికి నదీజలాలను ఉపయోగించి జలవిద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవడం, థర్మల్ కేంద్రాలను నెలకొల్పడము అవసరము. ఇట్లా థర్మల్ కేంద్రాలను పెడితే, గ్రామాలలో ఇంధనంక్రింద ఉపయోగించేందుకు కూడా కొన్ని పదార్థాలు లభ్యం అవుతాయి. ఇలా గ్రామాలకు చౌకగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడం సాధ్యం అవుతుంది.

గ్రామాలలో విద్యుచ్ఛక్తిని వినియోగం చేసేవారు అధికం అవుతూవున్నకొద్దీ పంపిణీ ఖర్చులు, వినియోగపు ఖర్చులు కూడా తగ్గుతాయి. ఒకచోటినుండి విద్యుచ్ఛక్తిని ఏ మార్గంమీదుగా గ్రామాలకు తీసుకుపోలూ వున్నప్పుడు, ఆ మార్గంలోవున్న అన్నిరకాల ఇళ్లలోను విద్యుచ్ఛక్తి విధిగా వినియోగించబడాలన్న నియతి వుండాలి. ఎక్కడో మారుమూలల్లోవుండే గ్రామాలకు విద్యుచ్ఛక్తి సమకూర్చి చేయవలసి వచ్చినప్పుడు, చౌకరకం సర్వీసులు చేయవలసి వస్తుంది. ఇందుకు అనేక విధాలుగా ఆలోచించవలసి వుంటుంది. ఇప్పుడు ఈ విద్యుచ్ఛక్తిని వ్యవసాయంలోను, గ్రామ పరిశ్రమలలోను అధికంగా వినియోగం చేయవలసి వుంది. ఇది ఒక్క వ్యవసాయదారులకు, ఎలక్ట్రికల్ ఇంజనీర్లకేగాక భారతదేశం ఆర్థిక వ్యవస్థ అంతకూడా పెద్ద సమస్య. భూమి మండి ఫలసాయాన్ని ఎక్కువగా సాధించడానికి విద్యుచ్ఛక్తిని ఎక్కువగా వినియోగం చేయవచ్చు. అంటే భూమి తాలూకు సహజ సంపదను సంపదగా రూపొందించడంలో ఈ శక్తి వ్యవసాయ కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పుకోవలసివుంది. కొంతమంది ఈ విద్యుచ్ఛక్తి గ్రామాలకు తీసుకొనిపోవడంవల్ల దేశంలో దారిద్ర్యాన్నే పూర్తిగా నివారించవచ్చునని కూడా ఆశ చేస్తున్నారు. దేశంనుండి ఆకలిని, నిరుద్యోగాన్ని పారద్రోలడానికి ఈ విద్యుచ్ఛక్తి ఉపకరణం కాగలదనుకుంటున్నారు.

గ్రామీణ విద్యుద్దీకరణం అన్నది ఒక్క ఆర్థిక సమస్య, ఇంజనీరింగ్ సమస్యమాత్రమే గాక, సామాజిక సమస్య, నైతిక సమస్య అని కూడా చెప్పబడుతున్నది. 1961 జనాభా లెక్కల ప్రకారం మన దేశంలో 5,66,947 గ్రామాలు వున్నాయి. వీనిలో మూడవ ప్రణాళిక అంతం అయ్యేనాటికి 43 వేల గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సమస్యలు కాగలదు. వాస్తవ ప్రణాళికలో మరో 66 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్

(రిజిస్టర్డ్ ఆఫీసు: వ.చిలీపట్నం—పెంటల్ ఆఫీసు: హైదరాబాద్)

మా బ్రాంచి

ఖరగపూర్ లో

(మిడ్నాపూర్ జిల్లా, పశ్చిమ బెంగాల్)

"హజారి భవన్"

136 A, మలాంచ రోడ్, భారీదా యందు

ఈ రోజున, 20-6-66 న

తెరువబడునని

ప్రకటించ సంతసించుచున్నాము.

మీ అందరి ఆదరాభిమానాలను అపేక్షిస్తున్నాము.

కె. ఎస్. దత్, ఛైర్మన్. టి. ఆర్. భగవత్, జనరల్ మేనేజరు.

మంచి ఆరోగ్యముకొరకు

మరియు ఎక్కువ పాలు ఇచ్చుటకు

OK బ్రాండ్ పశుగ్రాసం

అన్ని పశువులకు విటమిన్లుతో కూడిన ఆహారము.

50.72 కిలోల బస్తాలలో దొరుకును.

దొరుకు చోట్లు :—

గుంటూరు జిల్లా :—

(1) నంబూరు పార్థసారథి అండ్ కో., బండల బజారు, గుంటూరు.
(2) కోరమాండల్ ఏజెన్సీస్, సంతపేట, ఒంగోలు.
(3) కిసన్ ట్రేడర్సు, పోలీసుస్టేషన్ ఎదుట, దర్బార్‌రోడ్డు, చీరాల.
(4) కిసన్ ట్రేడర్సు, బస్‌స్టాండు దగ్గర, బాపట్ల.
(5) శ్రీ కన్యకాపరమేశ్వరీ జనరల్ స్టోర్సు, తెనాలి.

కృష్ణాజిల్లా :—

(1) గజవల్లి కోటయ్య, నూకల సుబ్బారావు అండ్ కో. } కెనాల్ రోడ్డు, విజయవాడ.
(2) యండూరి రాధాకృష్ణమూర్తి, పి.వి.ఆర్. కృష్ణమూర్తి } మసీదు సెంటు, విజయవాడ.
(3) జయా ట్రేడర్సు, లిలీరోడ్డు, గుడివాడ.
(4) శ్రీ సీతారామ ట్రేడింగ్ కంపెనీ, కొత్తపేట, నూజివీడు (కృష్ణాజిల్లా)

పశ్చిమ గోదావరి జిల్లా :—

(1) రామకృష్ణ ట్రేడింగ్ కంపెనీ (పారీస్ పెస్టిసైడ్ డిస్ట్రిబ్యూటర్స్), కెనాల్‌రోడ్డు, ఏలూరు.
(2) లక్ష్మీ కలపంపాటి అండ్ కో., పెయిన్‌రోడ్డు, పాలకొల్లు.
(3) నరసిమ్హ అండ్ వేయులు, పెయిన్ రోడ్డు, భీమవరం.

తూర్పు గోదావరి జిల్లా :—

(1) బొగ్గవరపు అప్పారావందం, చిట్టూరివారి వీధి, కాకినాడ.
(2) బొండాడ [illegible] అండ్ కో., తుని.

ముఖ్యమైన యితర చోట్ల స్టాకిస్టులు కావలెను.

వివరములకు :

గుంటూరు, కృష్ణా, పశ్చిమ అండ్ తూర్పు గోదావరిజిల్లాలకు డిస్ట్రిబ్యూటర్స్ :

శ్రీ మధు ట్రేడింగ్ కంపెనీ, భవన్నారాయణ వీధి, విజయవాడ—1 (ఎ.పి.)

శ్రీకాకుళం, విశాఖపట్నం, వరంగల్, ఖమ్మంజిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు :

తారా ఏజెన్సీస్, గోవిందరావు రామచంద్రరావు వీధి, సూర్యారావుపేట, విజయవాడ—2.

ఉస్మానియా యూనివర్శిటీ :

మెట్రిక్యులేషన్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జూన్ 19—1966 ఏప్రిల్‌లో జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం మెట్రిక్యులేషన్ పరీక్షలో ఈ దిగువ నెంబర్లగల అభ్యర్థులు కృతార్థులయ్యారు.

ప్రథమ క్రమంలో మొదటి డివిజన్:
58 సాటో
581 సయ్యద్ అలీ ఉద్దీన్ అహమ్మద్
34 సుమతి సిహెచ్ బట్

పరుస నెంబర్లలో : 36 76 27 245 476 552 11 557

రెండు నెంబర్లు క్రమంలో రెండవ డివిజన్:
3 8 12 15 23 25 26 29 44 46 49 51 63 65 73 74 114 28 31 37 45 202 06 23 47 48 51 59 63 307 63 81 97 409 20 27 48 53 550 61 74 602 13 23.

మూడవ డివిజన్‌లో ఉత్తీర్ణులు :
2 16 17 33 35 56 64 70 88 89 101 12 20 40 44 50 55 80 88 91 213 19 27 30 46 56 3 304 09 11 20 22 24 31 3 50 53 69 71 85 88 93 408 23 28 47 88 505 07 10 32 36 51 55 58 79 85 93 600 04 12 27 31.

విత్తనాల పంపిణీలో ప్రభుత్వ వైఫల్యం

పశ్చిమ జిల్లాలో పరిస్థితి

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జూన్ 17 : రైతులకు పరిత్తనాలు ఈ సీజన్‌లో పంచాయతీ సమితులద్వారా పంపిణీ చేయాలనే ప్రభుత్వ విధానం బ్లాక్‌మార్కెట్‌కు దారితీసింది. కొద్దిగా జరిగిన పంపిణీ కూడా పక్షపాతంతో జరిగినట్లు తెలుస్తున్నది.

రెండు పంచాయతీ సమితులలో పరిత్తనాలను, ఆహార అవసరాలకుగాను మామూలు ధాన్యంగా విక్రయించి వేశారు. విత్తనాల పంపిణీని తనిఖీ చేయడానికి వెళ్లిన అధికారి ద్వారా ఈ విషయం వెల్లడి అయింది. ఈ జిల్లాలో కాంగ్రెస్‌పార్టీకివెందని ప్రజలకు, వ్యవసాయానికరాలకు తేలికగా విత్తనాలు లభ్యం కాకపోవచ్చని భయపడుతున్నారు.

రాష్ట్ర వార్తలు

గుడివాడ అగ్ని బాధితులకు సహాయం

గుడివాడ, జూన్ 18 : భారతీయ గ్రామీణ మహిళామండలి కృష్ణాజిల్లాశాఖ అధ్యక్షురాలు శ్రీమతి ముసునూరి కనూర్తిదేవి, మందపాడు అగ్నిబాధితులకు 9 బస్తాల బియ్యం, 300 పాతవస్త్రములు సేకరించి పంచిపెట్టారు. స్థానిక మహిళల సహకారంతో మండలితరఫున వీటిసేకరణ, పంపకము జరిగినవి. పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు, కార్యకర్తలు కూడా పంపక కార్యక్రమ నిర్వహణలో తోడ్పడ్డారు.

శ్రీ చంద్రాల సీతారామారావు, శ్రీ చావరాల రంగారావుగార్లు మందపాడు అగ్నిబాధితులకు ఉప్పు, మిరపకాయ, చింతపండు, ఉల్లిపాయలు 250 కుటుంబాలకు 4 రోజులకు సరిపడ పంచిపెట్టారు.

స్థానిక ప్రొవిజనులు అసోసియేషన్—ఒక్కొక్క కుటుంబానికి 2 పల్లాలు, 1 గిన్నె 1 గ్లాసు వంతున 250 కుటుంబాలకు పంచిపెట్టారు. గుడివాడ మునిసిపల్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌వారు, మందపాడులో అగ్నిబాధితులైన మునిసిపల్ ఎంప్లాయీస్‌కు అసోసియేషన్ నిధినుండి సహాయము చేయుటకు నిర్ణయించారు. (స్వ. వి.)

శ్రీ విజయ భాస్కరరెడ్డి స్వదేశాగమనం

(స్వకీయ. విలేఖరి)

కర్నూలు, జూన్ 18 : కర్నూలు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి అమెరికా పర్యటన జయప్రదంగా ముగించుకొని నిన్న ఇక్కడకు తిరిగివచ్చారు. అమెరికాలో సెకండరీ విద్య, వ్యవసాయ స్థితులను ఆయన రెండు వేలపాటు పరిశీలించివచ్చారు. పరిషత్తు కార్యాలయంవద్ద ఆయనకు ఘన స్వాగత మిచ్చారు.

నిన్న సాయంత్రం పరిషత్తులో జరిగిన సన్మాన సభలో శ్రీ విజయభాస్కరరెడ్డి ప్రసంగిస్తూ అమెరికాలో ఉత్పత్తి పెంపొందించే కృషిలో, వ్యవసాయ విశ్వవిద్యాలయాల పరిశోధనా కార్యక్రమాలకు, రైతులకుమధ్య మంచి సమన్వయం వుందని చెప్పారు. మన దేశంలో సెకండరీ విద్య నడ్రమ రీతులలో అభివృద్ధి జరుగుతోందని, స్వల్పకాలంలో అమెరికా ప్రమాణాలకు చేరుకోగలమని శ్రీ విజయ భాస్కరరెడ్డి ఆశాభావం వ్యక్తపరిచారు.

గ్రామస్థాయి కార్యకర్తల సర్వీసు నిబంధనలు

వెంటనే నిర్ణయించాలని రేపల్లె బహిరంగ విజ్ఞప్తి

రేపల్లె, జూన్ 18 : రేపల్లె తాలూకా గ్రామ స్థాయీ కార్యకర్తలు గ్రామ సేవికల సమావేశము రేపల్లె కో—ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో జరిగినది. సభకు శ్రీ డి. వి. బుచ్చిరావు (రేపల్లె పంచాయితీ సమితి అధ్యక్షులు) అధ్యక్షత వహించారు. గ్రామ సేవికలు ప్రార్థనతో సమావేశం ప్రారంభమైనది. సభను శ్రీ తుంగం రాధాకృష్ణమూర్తి (పల్లపట్ల పంచాయితీ సమితి అధ్యక్షులు) ప్రారంభించారు. శ్రీ కొరటాల సత్యనారాయణ (యం. యల్. ఏ) శ్రీ ఈపూరు సుబ్బారావు (యం. యల్. ఏ) శ్రీ సి. హెచ్. వెంకటేశ్వర్లు, (బి. డి. వో) పల్లపట్ల) శ్రీ వై. డి. యన్. శర్మ, రాష్ట్ర గ్రామస్థాయీ సంఘ అధ్యక్షులు శ్రీ బండి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ ఏ. జానకి రామయ్య జిల్లా సంఘ అధ్యక్షులు మొదలగువారు ప్రసంగించారు. సభవారు ఈ దిగువ తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించారు.

గ్రామ స్థాయీ కార్యకర్తల గ్రామ సేవికల సర్వీసు నిబంధనలు ఇంతవరకు నిర్ణయాలుగ పనిచేస్తున్న గ్రామ స్థాయి కార్యకర్తలకు ప్రమోషన్‌కు అవకాశములు లేకున్నందున ప్రమోషన్ అవకాశాలు నిర్ణయించేందుకు గుంటూరుజిల్లా సంఘం చొరవతీసుకొని ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించవలసినదిగా తీర్మానించారు.

గ్రామ స్థాయీ కార్యకర్తలకు ఉద్యోగం చార్టు ఒక విధంగా ప్రభుత్వం వారు నిర్ణయిస్తే ఆచరణలో దానిని వక్రీకరించి వెట్టి ప్రతిదానికి గ్రామ స్థాయి కార్యకర్తలను వినియోగిస్తూ లాటరీ అమ్ముకునే ఏజంట్లుగా తయారు అయినందులకు సభవారు విచారం వ్యక్తం చేస్తూ ఈ పద్ధతికి స్వస్తి చెప్పే విధంగా ఉత్తర్వులు వెంటనేవిడుగా ప్రభుత్వం వారిని అభ్యర్థిస్తూ తీర్మానించారు. (స్వ. వి)

పశుపోషణ శాఖ ఉద్యోగుల కోర్కెలు

పరిష్కారానికి చర్యలు : ప్రతినిధి వర్గానికి ఎ సి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18 : ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధకశాఖ వెటరినరీ శాఖ ఉద్యోగుల సంఘం (ఐ. ఎన్. టి. యు. అనుబంధసంస్థ) వ్యాళుమైన కోర్కెలు తీర్చుటకు ప్రభుత్వం సమగ్రమైన చర్యలు గైకొనగలదని, ఆ సంఘం ప్రతినిధివర్గానికి, ఇటీవల ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి హామీ యిచ్చారు.

మంత్రికి సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో ఈ ప్రతినిధివర్గం 25 కోర్కెలను పేర్కొన్నారు.

దుస్తుల సన్నలు, సీనియారిటీ ప్రకారం ఉద్యోగాలలో ప్రమోషను, రిక్రూట్ అలవెన్సు, తెలంగాణకు చెందిన సిబ్బందికి రిక్షణలు ఈ కోర్కెలలో ముఖ్యంగా వున్నవి.

శ్రీ జి. సంజీవరెడ్డి (ఎం. ఎల్. ఎ.), శ్రీ ఎం. ఎ. రషీద్ (ఎం. ఎల్. ఎ.), శ్రీ తజ్మల్ హుస్సేన్ ఈప్రతినిధివర్గానికి నాయకత్వం వహించినారు. ముందుగా పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు, పాల సరఫరా పథకం ఉద్యోగులు మంత్రి నివాసమునకు పూరేంపుగా వెళ్లారు. (స్వ. వి)

రిటైర్డ్ ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ బకాయిలు

రాజోలు, జూన్ 14 : తూర్పు గోదావరి జిల్లా పరిషత్ పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల ప్రావిడెంట్‌ఫండ్ బకాయిల విషయం జూన్ నెలాఖరులోగా పరిష్కరించేయనిచో జులై మొదటి వారం నుంచి నిరాహారదీక్ష కొనసాగించ గలమని రాజోలు తాలూకా రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ లంభట్ట సీతారామరాజు జిల్లా పరిషత్‌కు నోటీసు యిచ్చారు. 5 సంవత్సరాల క్రితం పదవీ పరమణ జరిపిన ఉపాధ్యాయుల ప్రావిడెంట్‌ఫండ్ బకాయిల పరిష్కారము విషయమై ఎన్ని నోటీసులు యిచ్చినా, లాయర్ నోటీసు యిచ్చినా కనీసం సమాధానమైనా ఇవ్వని కారణాన ఈ పనికి తలపడవలసి వచ్చినదని ఇందు రాజకీయ కారణాలుగాని, రాజకీయ పార్టీల ప్రాబల్యము కాని లేదని ఈ విషయం జిల్లా కలెక్టరుకు పాలన శాఖకు తెలియజేసినట్లు శ్రీ సీతారామరాజు తెలియజేయుచున్నారు. (స్వ. వి)

తెనాలిలో ఏకేకాంత విజ్ఞాన సమితి సాపన

తెనాలి, జూన్ 18 : ఇటీవల ఇక్కడ శ్రీ త్రిపురమల్లు నరసింహం అధ్యక్షతన సమావేశమైన సభలో "ఏకేకానంద విజ్ఞాన సమితి"ని స్థాపించి ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు : శ్రీ త్రిపురమల్లు నరసింహం, ఉపాధ్యక్షులు : శ్రీయుతులు రెడ్డి బత్తుల రామిరెడ్డి, అక్కరాజు రామవాధరావు, దిగువర్తి పుణ్యయ్య, కాకుమాను రామారావు, కార్యదర్శి : శ్రీ అల్. భావనాబుషి, సహాయ కార్యదర్శులు : శ్రీ వై. నాగేశ్వరశర్మ, శ్రీ కె. పరమేశ్వరశర్మ, కోశాధికారి : శ్రీ షేక్ మస్తాన్. మరి 12 మంది కార్యవర్గ సభ్యులు. (స్వ. వి.)

** దినఫలం **

నూతన వ్యవహారములు : జూన్ 20 సోమవారం మంచిది. 21 మంగళవారం సాయంత్రం 6.25 గంటలవరకు తిథిమంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. ప్రయాణాలకు : జూన్

కొరత మాసాలకై తగు జాగ్రత్తలు

ఆహార నిల్వల విషయంలో తీసుకున్నట్లు సుబ్రహ్మణ్యం వెల్లడి

మద్రాసు, జూన్ 18 :

జూలై, ఆగష్టు, సెప్టెంబర్ మాసాలలో ఏర్పడబోయే తిండిగింజల కొరతను ఎదుర్కొనేటందుకు తగుముందు జాగ్రత్తలను తీసుకోవడం జరిగిందని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు ప్రకటించారు

అక్టోబర్, నవంబర్ కోతలకు ముందు సాధారణంగా కొరత ఏర్పడుతుంది. ఈ గడ్డుకాలానికిగాను దేశం మొత్తం మీద తగు భద్రతా చర్యలను తీసుకోడమే గాక, దేశంలో వానాకాలంలో వరదలు ఘోరంగా ఏర్పడితే కూడా తట్టుకునేందుకుగాను, కొన్ని కీలక ప్రాంతాలలో నిల్వలను పుంచడం చేస్తున్నామని శ్రీ సుబ్రహ్మణ్యం ఢిల్లీకి విలేకరులకు వివరించారు.

"అయితే ఇవన్నీ చేశాం గనుక కష్టాలు రావు అని మాత్రం చెప్పలేను" అని కూడా ఆయన పేర్కొన్నారు. "మనం కాయకష్టంతో కృషిచేసి యిబ్బందిని సాధ్యమైనంత తగ్గించడమే మనం చేయవలసిన పని. నిజానికి మనం అత్యంత క్లిష్టమైన పరిస్థితులలో వుంటున్నాము" అని మంత్రి వివరించారు.

దేశంలో ధాన్యం రవాణా మీద ఆంక్షలు ఎత్తివేస్తే కొరత ప్రాంతమేతో తెల్సుకోడం కష్టమైపోతుంది. కనుక ఇప్పుడు మండలాలే వుంచిని అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

కాశ్మీర్ లో నందా పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 18 : కేంద్రమంత్రి శ్రీ నందా జమ్ము, కాశ్మీర్‌లో రేపటి నుంచి మూడు రోజులు పర్యటిస్తారు. సరిహద్దులలో ఏర్పాట్లు పటిష్టంగా ఉన్న విషయాన్ని గురించి, గత ఆగస్టులో మాదిరిగా అక్రమ ప్రవేశాలు చొరబడుకుండా ఉండడాన్ని గురించి జరిగిన భద్రతా చర్య ఏర్పాట్లను శ్రీ నందా పరిశీలిస్తారు.

శ్రీ నందా బారాముల్లా, శ్రీనగర్, అనంత్‌నాగ్ పరిహద్దు కేంద్రాలకు వెళ్లి, అక్కడ భద్రతా ఏర్పాట్లను చూసి అధికారులతో చర్చలు జరుపుతారు.

జమ్ము, కాశ్మీరుకు సంబంధించిన వివిధ విషయాల గురించి ముఖ్యమంత్రి శ్రీ సాదిక్‌తో శ్రీ నందా శ్రీనగర్‌లో చర్చలు జరుపుతారు.

కాంగ్రెసు సంస్థ ఏర్పాటుచేసిన అనేక బహిరంగ సభలలోను శ్రీ నందా ప్రసంగిస్తారు. ఆయన తిరిగి 22న ఢిల్లీ చేరుతారు.

—:o:—

ఇండోనీసియా ప్రతినిధివర్గం

త్వరలో నే భారత్‌కు రాక

జకార్తా, జూన్ 18 : భారతదేశ త్వరలో పార్లమెంటరీ ప్రతినిధివర్గాన్ని ఇండోనీసియా పంపనున్నదని అంబాసా వార్తాసంస్థ నేడు ప్రకటించింది. ఇండోనీసియా పార్లమెంటు స్పీకర్ హాజులవ్‌మద్‌సిఖ్రాదు, భారత రాయబారి శ్రీ పి. రత్నంమధ్య జరిగిన చర్చలలో ఈ విషయాన్ని శ్రీ ఖైరు తెలిపారని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ఉభయులు తమ దేశాలమధ్య సంబంధాలను, మరికొన్ని అంతర్జాతీయ సమస్యలను గురించి 90 నిమిషాలు చర్చించారు.

ప్రస్తుత ఆర్థిక సమస్యలను అధిగమించడానికి ఇండోనీసియాకు భారతదేశం సహాయం చేయగలదని శ్రీ రత్నం తెప్పారు.

—:o:—

గ్రాఫైట్ మూల పారిశ్రామిక సంఘం

రాజమండ్రి, జూన్ 18 : అఖిల భారత గ్రాఫైటు మూల పారిశ్రామిక సంఘం సర్వసభ్య వార్షిక సమావేశం, ఇటీవల ఇక్కడ జరిగింది. కార్యదర్శి శ్రీ లోలుగు లక్ష్మణరావు సమర్పించిన 1965—66 వార్షిక నివేదిక, జమాఖర్చుల లెక్కలూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

రానున్న సంవత్సరానికి యీ క్రిందివారిని కార్యనిర్వాహులుగా ఎన్నుకున్నారు.

శ్రీ నన్నూభాయి హెచ్. భట్—అధ్యక్షులు, శ్రీ దాసరి మల్లిఖార్జునరావు—ఉపాధ్యక్షులు, శ్రీ లోలుగు లక్ష్మణరావు—కార్యదర్శి, శ్రీ జాగరపు సన్యాసిరావు (కోశాధికారి), సర్వశ్రీ గారపాటి సత్యనారాయణ చల్లా వారాయణరావు—మా నేపల్లి సుబ్బన్న, సప్పు ముసలయ్య (సభ్యులు) (స్వ. వి.)

—:o:—

ఇంగ్లాండ్ 355 ఆలౌట్

లండన్, జూన్ 18—వెస్ట్ ఇండీస్ ఇంగ్లాండ్‌ల మధ్య లార్డ్స్ మైదానంలో జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టు మూడవ రోజైన నేడు వెస్ట్ ఇండీస్ తొలి ఇన్నింగ్స్ 269 పరుగులకు జవాబుగా ఇంగ్లండు 355 పరుగులు సాధించి తొలి ఇన్నింగ్స్‌లో ఆలౌట్ అయ్యాయి.

వెస్ట్ ఇండీస్ జట్టు తమ రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి ఈ రోజు ఆట ముగిసేసరికి 18 పరుగులకే ఒక వికెట్ నష్టపోయింది, ఇంగ్లండ్ జట్టులో టామ్ గ్రావ్నీ 96 జిమ్ పార్క్స్ 91 పరుగుల చేశారు కాని పరుగులూ చాలవస్తేట్ ఎకాత్తు సెంచరీలు కొట్టేయగలరు.

తూర్పు పాక్‌లో 100 మంది మృతి

వరదలు కారణంగా

ఢాకా, జూన్ 18—తూర్పు పాకిస్తాన్‌లో ఉత్తర, తూర్పు ప్రాంతాలలో సంభవించిన వరదలవల్ల మొత్తమంది చనిపోయారు, దాదాపు 70 వేలమంది తమ గృహాలను వదలి, ఇతరచోట్ల తలదాచుకొన్నారు.

ఈ వరద ప్రాంతాలలో పర్యటించిన అనంతరం, తూర్పు పాకిస్తాన్ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ దివాన్ అబ్దుల్ జలీల్ మాట్లాడుతూ, పంటలు పూర్తిగా ధ్వంసమయ్యాయనీ, వేలాది పశువులు కూడా చనిపోయాయనీ చెప్పారు.

తూర్పు పాకిస్తాన్ ఈశాన్య ప్రాంతంలోని సిల్హెట్ జిల్లాలో 100 మంది చనిపోయారనీ, 130 మంది జాడ తెలియడం లేదనీ అనధికార వార్తలను నేడు పాకిస్తాన్ అబ్జర్వర్ వార్తా పత్రిక ప్రచురించింది.

బ్రహ్మపుత్రా, యమునా నదులు, వాటి ఉప నదులు వరదలలో ఉన్నాయి. ఇవి తూర్పు పాకిస్తాన్‌లో గల 17 జిల్లాలలోను అరు జిల్లాలలో 30 లేక చదరపు మైళ్ల ప్రాంతంలో వ్యాపించాయనీ, ఇందువల్ల 80 లక్షలమంది ప్రజలు దెబ్బ తిన్నారనీ అంచనా.

—:o:—

చట్టబద్ధంగా వ్యవహరించని కంపెనీలు

మే నెలలో నాలుగు కేసులు దాఖలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18 : శ్రీయుతులు సంజీవయ్య, సంజీవరెడ్డి గార్లమధ్య కుదిరిన ఒప్పందం విషయం రాజధాని రాజకీయ వర్గాలలో సంభ్రమాశ్చర్యాలను కలిగించింది.

ఈ నాయకుల మధ్య ఒప్పందం పార్టీ విప్పారు ముందు "ఇది నిజమా" అని భ్రాంతిపడ్డారు.

దానున్న ఎన్నికల తృష్ణ కాంగ్రెసు నాయకులు ఏకం కావడం శ్రేయస్కరమనే దృష్టితో ఇట్లాకలిశారు కాబోలునని కొందరు అనుకుంటున్నారు.

శ్రీ సంజీవయ్య వర్గం, శ్రీ సంజీవరెడ్డివర్గం అనే రెండు భాగాలుగా కాకుండా, అంతా ఒక్కటే అనే భావంతో మెలగాలని ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్న ఉభయులూ అభిలాషలు భావిస్తున్నారు.

ఇది శ్రీ సంజీవయ్యగెలుపుగా సంజీవయ్య అనుచరులు చెబుతున్నారు. నేటికీ శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్య ఇంటికి వెళ్లి రాజీకి సిద్ధపడడం ఆయన గెలుపుగాక మరేమిటని వీరు ప్రశ్నిస్తున్నారు.

శ్రీయుతులు సంజీవయ్య, సంజీవరెడ్డి గార్లను కలవాలని వేసిన ప్రయత్నం ఫలించిందని, శ్రీ ఎన్.సి. సుబ్బారెడ్డిగారి అనుచరులు సంతోషిస్తున్నారు.

ఇప్పుడు కుదిరిన ఒప్పందం వివరాలు ఏమిటో ఇంకా తెలియకపోయినా, అవి ఎలా అమలు జరుగుతాయో చూడకపోయినా, రెండవరకు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్య ఇంటికి వెళ్లి రాజీపడక తప్పని పరిస్థితి ఏర్పడేటట్లు చేసిన ప్రజ్ఞను శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రదర్శించారని మరికొందరు అంటున్నారు.

రాజధానిలో ప్రభుత్వ అధికార భవనం 'బ్లాక్ వ్యూ' ఈ వేళ కాంగ్రెసు కార్యకర్తల కూడలిగా మారిపోయింది. నేటి సాయంత్రం శ్రీయుతులు సంజీవయ్య, రమణారావయ్య, ఎ.సి. సుబ్బారెడ్డి, మూతల రామచంద్రారెడ్డి గారలు సమావేశమై ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు.

శ్రీ మంచెన వెంకట్రాజాగారు, శ్రీ సంజీవయ్య, శ్రీ రమణారావయ్య ముప్పగుపాలలతో మంతనాలు జరిపారు.

నాయకుల కలయిక

వివిధ వర్గాల అభిప్రాయాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18 : శ్రీయుతులు సంజీవయ్య, సంజీవరెడ్డి గార్లమధ్య కుదిరిన ఒప్పందం విషయం రాజధాని రాజకీయ వర్గాలలో సంభ్రమాశ్చర్యాలను కలిగించింది.

ఈ నాయకుల మధ్య ఒప్పందం పార్టీ విప్పారు ముందు "ఇది నిజమా" అని భ్రాంతిపడ్డారు.

దానున్న ఎన్నికల తృష్ణ కాంగ్రెసు నాయకులు ఏకం కావడం శ్రేయస్కరమనే దృష్టితో ఇట్లాకలిశారు కాబోలునని కొందరు అనుకుంటున్నారు.

శ్రీ సంజీవయ్య వర్గం, శ్రీ సంజీవరెడ్డివర్గం అనే రెండు భాగాలుగా కాకుండా, అంతా ఒక్కటే అనే భావంతో మెలగాలని ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్న ఉభయులూ అభిలాషలు భావిస్తున్నారు.

ఇది శ్రీ సంజీవయ్యగెలుపుగా సంజీవయ్య అనుచరులు చెబుతున్నారు. నేటికీ శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్య ఇంటికి వెళ్లి రాజీకి సిద్ధపడడం ఆయన గెలుపుగాక మరేమిటని వీరు ప్రశ్నిస్తున్నారు.

శ్రీయుతులు సంజీవయ్య, సంజీవరెడ్డి గార్లను కలవాలని వేసిన ప్రయత్నం ఫలించిందని, శ్రీ ఎన్.సి. సుబ్బారెడ్డిగారి అనుచరులు సంతోషిస్తున్నారు.

ఇప్పుడు కుదిరిన ఒప్పందం వివరాలు ఏమిటో ఇంకా తెలియకపోయినా, అవి ఎలా అమలు జరుగుతాయో చూడకపోయినా, రెండవరకు శ్రీ సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్య ఇంటికి వెళ్లి రాజీపడక తప్పని పరిస్థితి ఏర్పడేటట్లు చేసిన ప్రజ్ఞను శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రదర్శించారని మరికొందరు అంటున్నారు.

రాజధానిలో ప్రభుత్వ అధికార భవనం 'బ్లాక్ వ్యూ' ఈ వేళ కాంగ్రెసు కార్యకర్తల కూడలిగా మారిపోయింది. నేటి సాయంత్రం శ్రీయుతులు సంజీవయ్య, రమణారావయ్య, ఎ.సి. సుబ్బారెడ్డి, మూతల రామచంద్రారెడ్డి గారలు సమావేశమై ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు.

శ్రీ మంచెన వెంకట్రాజాగారు, శ్రీ సంజీవయ్య, శ్రీ రమణారావయ్య ముప్పగుపాలలతో మంతనాలు జరిపారు.

సమితిలో చైనా సభ్యత్వం

మలేసియా మద్దతు

కౌలాలంపూర్, జూన్ 18 : సమితిలో కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వం అభించేటట్లు చేయాలని మలేసియా బహిరంగంగా పేర్కొన్నది. అయితే కొమంటాంగ్ చైనాకు సభ్యత్వం రద్దు చేసి ఆ స్థానాన్ని కమ్యూనిస్టు చైనాకు కట్టబెట్టరాదని కూడా మలేసియా స్పష్టీకరించింది.

ప్రధాని ఇందిర బెల్గ్రేడ్ కైరోలను సందర్శించే సూచన

సోవియట్ పర్యటన అనంతరం నాసర్, టిటోలతో చర్చలు జరిపే అవకాశం

బెల్గ్రేడ్, జూన్ 19 : వచ్చేనెలలో సోవియట్ పర్యటన అనంతరం ప్రధాని ఇందిరాగాంధి బెల్గ్రేడ్‌లో ఒకరోజు గడపగలరని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

యుగోస్లావ్ ప్రధాని పీటర్ స్టాంబోలిక్, భారత వాణిజ్యశాఖమంత్రి శ్రీ మనూభాయ్‌షా తనను కలుసుకొన్న సందర్భంలో, ప్రధాని ఇందిరాగాంధికి తమ ఆహ్వానాన్ని అందజేయవలసిందిగా కోరినట్లు తెలుస్తున్నది.

ప్రధాని ఇందిరాగాంధి ఈ ఆహ్వానాన్ని అంగీకరించారనీ, మాస్కోనెళ్ళబోయేముందే లేక ఆ పిమ్మటనో బెల్గ్రేడ్‌లో ఒకరోజు గడుపగలమని తెలియజేసినట్లు తెలుస్తున్నది.

నాసర్‌నుకూడా పధాని ఇందిర కలుసుకొనే సూచన

కైరో: మాస్కోనుంచి స్వదేశానికి తిరిగివస్తూ, ప్రధాని ఇందిరాగాంధి, యు.ఎ.ఆర్ అధ్యక్షునితో చర్చించేనిమిత్తం కైరోలో ఒకరోజు ఆగుతారని తెలుస్తున్నది.

ఈ విషయమై ఢిల్లీ, కైరోల మధ్య చిత్తర్వర్తమానాలు జరుగుతున్నాయి.

అక్టోబర్ 20 వ తేదీ ఢిల్లీలో జరగనున్న విదేశ రాజ్యతంత్ర అధికారుల సభ విషయమై నాసర్, టిటోలతో ఆమె చర్చిస్తారు.

రష్యా నుంచి దుంపనూనెల దిగుమతికి ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 18 : ప్రాచ్యదేశాలకు గింజల నుంచి తీసే నూనెను పదేళ్ల వ్యవధిలో మరికొన్ని దిగుమతి చేసుకొనేందుకై ప్రభుత్వ వాణిజ్య సంస్థకు రష్యన్ అధికారులకు మధ్య సంతకాలు జరిగినవి. దేశంలో దుంపనూనెల కొరత నివారణకు ఇది కొంత తోడ్పడుతుంది.

90 కోట్ల డాలర్‌లు భారత్‌కు ఋణం

ఈ ఆర్థిక సంవత్సరానికి యివ్వడానికి సహాయక బృందం నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 18 :

ఈ ఆర్థిక సంవత్సరానికిగాను భారత సహాయక బృందం భారత్‌కు ప్రాజెక్టుతో ముడిపెట్టబడని అవసరాల నిమిత్తం 900 మిలియన్ డాలర్‌లు (675 కోట్ల రూపాయలు) యివ్వనున్నట్లు నమ్మకంగా తెలుస్తోంది.

భారత సహాయక బృందం ఇంతవరకు ఇంత మొత్తం ఏ ఆర్థిక సంవత్సరంలోనూ ఇవ్వలేదు.

ఈ ప్రణాళికేతర సహాయమేగాక కొంత ప్రాజెక్టులకు సహాయం కూడా ఈ సహాయక బృందం ఇస్తారని తెలుస్తోంది. అయితే ఈ మొత్తం ఎంత అనేదీ నవంబర్‌లోగాని తెలియదు.

కాని యరతృప్తకరమైన ప్రాజెక్టులతో ముడిపెట్టకుండా ఇస్తున్నా ఈ సహాయం, రూపాయి విలువ తగ్గింపుకన్నా వస్తున్నది. ముందు వచ్చినంటే బాగుండేది అని నిపుణులు అంటున్నారు.

ఈ సహాయం ధృష్ట్యా దిగుమతి సరకుల విషయంలో ప్రభుత్వం మరి కొన్ని ఉదార చర్యలు త్వరలో ప్రకటించగలదని తెలుస్తోంది.

—:o:—

కేంద్రప్రభుత్వంపై ఆంధ్రాసహకార సంఘాల తీర్మానం

పచ్చేలక్ సభ సమావేశంలో అతివాదులచే ప్రతిపాదన

తెనాలి, జూన్ 18 : జూలై 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యే లోక్‌సభ సమావేశములో శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వంపై తమ పార్టీ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదిస్తుందని అతివాద కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘం సభ్యుడు శ్రీ ఎం. బసవపున్నయ్య నేడిక్కడకు చెప్పారు.

రూపాయి విలువ తగ్గింపు, క్లిష్ట ఆహార పరిస్థితి, అవసర వస్తువుల ధరల పెరుగుదల—వీటిపై ఈ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించదలచుకున్నట్లు అయన చెప్పారు.

విజయవాడలో అగ్నిప్రమాదాలపై చర్యాప్తు

20 వ తేదీనుంచి ప్రారంభం

విజయవాడ, జూన్18—విజయవాడపట్టణంలోను, పరిసరాలలోను ఇటీవల అగ్ని ప్రమాదాలు సంభవించిన ప్రాంతాలలోను దర్యాప్తు సంఘం ఈ నెల 19 వ తేదీ ఉదయం 8గంటలనుంచి పర్యటన జరుపుతుందనీ, 20వ తేదీ ఉదయం 11 గంటలనుంచి సాక్ష్యాన్ని స్వీకరిస్తాలనీ కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ జయకర్ పి. జాన్సన్ నేడు తెలియజేశారు.

అగ్ని ప్రమాదాలు సంభవించడానికి గల కారణాలను వివరించదలచినవారు, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా తగు సూచనలు చేయదలచినవారు దర్యాప్తు సంఘాన్ని విజయవాడలోని జిల్లా పరిషత్ అతిథి గృహంలో కలిసికొనవచ్చు.

—:o:—

భీమాసంస్థలో కంప్యూటర్ల స్థాపన

నిరసనగా బందరులో ఊరేగింపు

బందరు, జూన్ 15 : దేశవ్యాప్తంగా తామెంత ఆందోళన జరిపినా, లక్ష్యపెట్టక జీవితభీమాసంస్థ ఉన్నతాధికారులు బొంబాయి, కలకత్తా, కార్యాలయాల్లో ప్రారంభించి, కంప్యూటర్ల స్థాపనద్వారా సిబ్బంది నిర్వహణలో క్లిష్టపరిస్థితి తమ్మన్నందుకు నిరసనగా 14 వ తేదీన యిక్కడి డివిజనల్ కార్యాలయం సిబ్బంది పెద్ద వూరేగింపు జరిపారు. ఆ తరువాత పురమందిరంలో పార్టీ మెంటు సభ్యులు శ్రీ ముండల వెంకటస్వామి అధ్యక్షతను సభ జరిగింది. వివిధ సంఘాల వారుకులలోనూ పలువురు ఈ ఆందోళనను పట్ల వ్యతిరేకతవ్యక్తం చేశారు.

ఆందోళనకు సంబంధపడ్డవారికి నిరసనగా తీర్మానం కూడా చేయబడింది. (పు. వి)

సత్యాగ్రహులచే బెంగుళూరు పూనా మెయిల్ నిలుపుదల

పరిశ్రమ, జూన్ 18: ఇప్పుడికి 40 మైళ్ల దూరంలోని గుదగేనివద్ద బెంగుళూరు—పూనా మెయిల్‌ను సత్యాగ్రహులు నేడు అరగంటసేపు ఆపివేశారు. మైసూరు—మహారాష్ట్ర సరిహద్దు సమస్య పరిష్కారానికి కమిషన్‌ను వేయడానికి నిరసనగా ఈ సత్యాగ్రహం జరిగింది.

లాఠీస్వీర్ పురపాలక సభ్యుడు శ్రీ ఆనంద్ నాయకత్వంలో పలువురు నేడు మండి సత్యాగ్రహులు నేడు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. పోలీసులు 46 మందిని అరెస్టు చేశారు.

బదరీనాథ్‌కు ప్రధానిరాక

లక్నో, జూన్ 18 : ప్రధానమంత్రి శ్రీమతిఇందిరాగాంధి నేటి సాయంత్రం ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీతో కలసి ఇక్కడకు రాగానే ఘనస్వాగతం స్వీకరించారు.

ఆమె బదరీనాథ్ దర్శనానికి తరలి వెళ్లారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీయే.

చైనా విద్యాసంస్థల్లో విద్యార్థుల ప్రవేశాలు

ఆరు నెలలపాటు నిలిపివేసిన ఉత్తర్వు

పెకింగ్, జూన్ 19 : ఉన్నత విద్యారంగంపై ఇప్పటికే కొనసాగుతున్న "పెట్టబడి దారివర్గ భావాల ప్రభావాన్ని" అంతమొందించేందుకై విశ్వవిద్యాలయాలు, కళాశాలల విద్యాసంస్థలలోకి విద్యార్థులను చేర్చుకోవటాన్ని చైనా ప్రభుత్వం ఆరునెలలపాటు నిలిపివేసింది. ఈలోగా కొత్తతరహా ప్రవేశ పరీక్షల పద్ధతిని రూపొందిస్తారు.

విద్యాసంస్థలలో ప్రవేశం కోరే అభ్యర్థులు ఆరునెలలపాటు శ్రామికులుగా పనిచేస్తూ, "సాంస్కృతిక విప్లవాన్ని అధ్యయనం" చేస్తారని పెకింగ్ రేడియో ప్రసారం పేర్కొన్నది.

చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ, ప్రభుత్వంగైకొన్న నిర్ణయం ఫలితంగా ఈ చర్య తీసుకోవటం జరిగింది.

విద్యాసంస్థలలో ప్రవేశానికి సంబంధించిన కొత్తనిబంధనలను ఈ సంవత్సరాంతంలోనో లేక వచ్చే సంవత్సరారంభంలోనో ప్రకటిస్తారు.

—:o:—

తమిళనాడు విద్యార్థుల హిందీ వ్యతిరేకోద్యమం

తంజావూరు, జూన్ 18 : తమిళనాడు విద్యార్థులు హిందీ వ్యతిరేకోద్యమం నేడు నే డిక్కడ ప్రారంభించారు.

మద్రాసు రాష్ట్రంనుంచే కాక, ఇతర రాష్ట్రాలనుంచి విద్యార్థి ప్రతినిధులు కూడా దీనిలో పాల్గొంటున్నారు.

"ప్రజలు దృఢసంకల్పంతో కష్టాలు ఎదుర్కొనాలి"

—ఇందిరాగాంధీ విజ్ఞప్తి

బోపాల్ (యు. పి.), జూన్ 18 :

దేశాన్ని ప్రగతి పథాన నడిపేటందుకు ప్రజలు దృఢసంకల్పంతో కష్టించి కృషి చేయాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విజ్ఞప్తి చేశారు

ఈ సరిహద్దు ప్రాంతాన ఒక పెద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధి "దేశంలోని ఆర్థిక వనరులన్నింటి చేజారి పోకుండా అడ్డుకోవడం కొంత తెబ్బతీశాయి. అలాగే దేశంలో కొన్ని ప్రాంతాలలో కరువు కాటకాలు సంభవించి మరికొంత తెబ్బతీశాయి. ప్రస్తుతం దేశం అత్యంత క్లిష్ట పరిస్థితి గుండా పోతున్నది" అని వివరించారు. సరిహద్దులలో రక్షణదళాల శౌర్యసాహసాలను, కాపుకాసే ప్రాంతాలలో కష్టాలను ఎదుర్కొంటున్న ప్రజల ధైర్యస్థైర్యాలను ఆమె కొనియాడారు.

తిండిగింజలవిషయమై స్వయంసమృద్ధి సాధించడానికి మహారాష్ట్ర కొంత ప్రయత్నం చేస్తున్నదనీ, ఈ ప్రయత్నం చాలా ఆరోగ్యదాయకమనీ శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

—:o:—

రూపాయి విలువ తగ్గింపు కారణం

శచీన్ చౌధురి వివరణ

హైదరాబాద్, జూన్ 18 : రూపాయి విలువ తగ్గింపువిషయ లేఖన కుమారం, పరిశ్రమదారులు, వాణిజ్యవేత్తలు, ప్రజలు సహకరిస్తే ఆర్థికాభివృద్ధి సాధించగలమని శ్రీ శచీన్ చౌధురి ఇక్కడ అన్నారు.

పరిశ్రమల, వాణిజ్య ప్రతినిధుల సమావేశ మొకటిలో ప్రసంగిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి కేంద్రప్రభుత్వం ఒక్కటే రూపాయి విలువ తగ్గింపుకు బాధ్యులు కారు అన్నారు. "చైనా, పాకిస్తాన్ దురాక్రమణలు, అనావృష్టి కరువు కాటకాలు, బుణదాతల సంస్థ వారి సహకారం ఆగిపోయినట్లయితే పరిస్థితులే ఇందుకు దారితీశాయని" ఆయన అన్నారు

పైసూర్ కాంగ్రెస్ ఆందోళన

కామరాజ్‌తో నందా చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 18 : పైసూర్, మహారాష్ట్ర సరిహద్దు వివాదంపై ఒక పక్షికిక సంఘటనేయాలనికాంగ్రెసుకార్యవర్గం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా అందోళన ప్రారంభించిన పైసూరు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నందా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజుతో కలుసుకున్నారు.

ఈ ఆందోళనను ఉపసంహరించేందుకు మార్గాలను కొన్నింటిని శ్రీయుతులు కామరాజు, నందాలు చర్చించారని తెలుస్తోంది.

20వ తేదీనాడు మైసూరు కాంగ్రెస్ ప్రతినిధులొకటి ఢిల్లీవచ్చి శ్రీమతి గాంధిని, శ్రీ కామరాజును కలుసుకుని తమ కోర్కెలను వివరించి తదనుగుణమైన అదుపుకు ఒత్తిడి తేకుగలరని తెలుస్తోంది.

పర్యటనలోనున్న శ్రీమతి ఇందిర 23వ తేదీకి ఢిల్లీ వస్తారు. పోతే శ్రీ కామరాజు తమ సెలిక్షాంట్ యాత్రకు ముందుగా మద్రాసు వెళ్లాడని అనుకుంటున్నారు.

దేశీయాంగమంత్రి జూన్ 21వ కాశ్మీర్ పర్యటనకు వెళ్లనున్నారు. ఆ విషయంకూడా కాంగ్రెసు అధ్యక్షునితో ఆయన చర్చించారని తెలుస్తోంది.

—:o:—

పాటిల్ అమెరికా పర్యటన

ఈనెల 28 నుంచి

న్యూయార్క్, జూన్ 18 : కైలేశ్‌మంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ ఈ నెల 28వ తేదీనుంచి అధికారయుతంగా అమెరికాలో పర్యటిస్తారని నేడిక్కడ తెలిసింది.

శ్రీ పాటిల్ 28న న్యూయార్క్ చేరుతారు. అక్కడ ఆయన రెండు రోజులు ఉంటారు. అనంతరము వాషింగ్టన్‌లో మూడు, రేడు నాలుగురోజులు ఉంటారు.

శ్రీ పాటిల్ పర్యటన ఉద్దేశం ఏమిటో తెలియలేదు.

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు 6—తరి.
(1) కొక్కోక శాస్త్రం (2) పద్మగాథ (3) మంజరి పద్మిలుడు (4) 84 అనుభవములు (5) రహస్యభావాలు అల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/—. పోస్టేజి, ప్యాకింగ్ ఆధరం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS, (APP-7) Beat no. 13. Aligarh

ఖీ వా హా ము సకు ము ంది - సకు క

బాల్య ప్రాయములో మృదుత్వం పొందినట్లే వాంఛత్వకాలమునందు పెరుగు పొందుట, పొందిన శక్తిని తిరిగి పొందుటకు ఎటువంటి కారణంచేతనైనా పిరుదు బలహీనతపొందినట్లయితే సిగ్గుపడవద్దు. రోజే డాక్టర్ చౌధరి గారిని సంప్రదించి పోయిన శక్తిని బలపరచుకోండి.
చౌధరి డిస్పెన్సరి.
బ్రాంచ్: ఉపిరితోట్ యూనెం.1, ఆంధ్రప్రదేశ్ ఆఫీస్ ప్రక్కన, గాంధిసరకు, విజయవాడ—3. నెం. 2, రెచ్ స్ట్రీట్, పి. ఆర్. అండ్ వర్క్స్ పెనుకప్రక్కన, పబ్లిక్‌టోడ్, మద్రాసు—2.

బ్రాంకైటిస్?

పెప్స్ శీఘ్ర బ్రాంకైటిస్, జలుబుతో పీడితులు సాధారణ కాస్త్రాలను వదిలి శీఘ్రముగా శాశ్వత వరద విధానం చేయును. ఈ పిల్లలకు మాత్ర తరకిలిస్తారు.
ఆల్ఫా ఆరకర్ కెమికల్స్ ఉత్పత్తి శాశ్వత.
ఏజంట్లు మీకు కావలెను.
ఏ. బి. నెం. 143, హైదరాబాద్—12.

సెలవు మీద భుట్టో సిప్రమణ : అయూబ్‌ఖాన్‌చే బాధ్యతలస్వీకారం

రావల్పిండి, జూన్ 18 : పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టో అనారోగ్యం కారణంగా కొలవుమీద వెళ్లినట్లు, అయన పదవీ బాధ్యతలను అధ్యక్షులు అయూబ్‌ఖాన్ తీసుకుంటున్నట్లు నేడిక్కడ ప్రకటించబడినది.

శ్రీ భుట్టో, అయూబ్‌ఖాన్ అధికారంలోనికి వచ్చినప్పటినుంచి 1958 సం. మంత్రి ప్రభుత్వంలో మంత్రిగాఉన్నారు. విదేశాంగశాఖ మంత్రిగా ఆయన 1963నుంచి ఉంటున్నారు.

భుట్టో వైద్యం నిమిత్తము పదవి వదలి వెడుతున్నారని ప్రకటించిన అయూబ్ ఆ వికిత్స ఏమిటో, ఎప్పుడు దాని నిమిత్తం విదేశాంగశాఖ మంత్రి వెళ్లాలో ప్రకటించకపోయినప్పటికి శ్రీ భుట్టో ఇక తమ పదవికి తిరిగి రారని, ఆయన రాజీనామా చేసినట్లనని భావించబడుతున్నది.

రూపాయి విలువ తగ్గింపు

కృష్ణమీనన్ హెచ్చరిక

బొంబాయి, జూన్ 18 : స్వయంసమృద్ధి లక్ష్య సాధనకు తగినట్టుగా ధరల ప్రణాళికా విధానాన్ని మార్పు చేయాలని, దేశాభివృద్ధి అనేది "మరోకాలం ఎవరిపైనో" ఆధారపడి ఉండరాదని శ్రీ కృష్ణమీనన్ నిన్న ఇక్కడ అన్నారు.

రూపాయి విలువ తగ్గింపు ఒకసారి జరిగితే పునరావృతం కావటానికి దారితీయగలదనీ, అప్పటికి సంభవించకుండా నిరోధించటానికై విదేశీ ఒత్తిడిని తొలగించాలనీ, నిర్మాణాధికారం విదేశీ హస్తగతం కాకుండా చేయాలనీ ఆయన సూచించారు.

—:o:—

కృష్ణాజిల్లాలో 3 కొత్త హైస్కూళ్లు

జిల్లా అధికారి ఆదేశం

విజయవాడ, జూన్ 18—కొత్త ఇంటర్ గ్రేడెడ్ పాఠశాలలు విద్యా వసతుల క్రింద బందరులోని చిన్న బాల కృష్ణాపురి మెట్రోరియల్ మధ్యమిక పాఠశాల, విజయవాడ (గొల్లపూడి) పాఠశాల వరుసలోనూ పాఠశాల మధ్యమిక పాఠశాలను ఈ మాసం హైస్కూళ్లుగాను, విజయవాడలోని కొత్త పేటలో తెల్లపోలు రామా హైస్కూళ్లను ప్రారంభించేందుకు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. చక్రవరరావు ఆదేశాలు పంపారు.

ఈ పాఠశాలలో ఈ విద్యా సం. 9 వ తరగతి మాత్రం ప్రారంభిస్తారు. (పు. వి.)

దక్షిణకొరియా—భారతదేశాలమధ్య వాణిజ్యం పెంపొందించే అవకాశాలను పరిశీలించటానికి సియోల్‌నుండి 14 మంది సభ్యులుగల ఆర్థిక బృందం భారతదేశానికి వచ్చింది. ఈనెల 16 న ఈ బృందం న్యూఢిల్లీలో భారత వాణిజ్యశాఖ ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నప్పటి దృశ్యం.

అస్సాం కొండ జిల్లాలకు ప్రత్యేకరాష్ట్రం ఏర్పాటుచేయాలి

అతివాద కమ్యూనిస్టుపార్టీ సూచన

(స్వకీయ విలేఖరి) తెనాలి, జూన్ 19:

అస్సాం కొండప్రాంతం ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలనే కోర్కెను ప్రభుత్వం సుముఖత్వంతో పరిశీలించాలని కోరుతూ అతివాద కమ్యూనిస్టు పార్టీ తీర్మానించింది.

అజ్ఞాత నాగనాయకులకు, ప్రధానమంత్రికి మధ్య ఇంతవరకు జరిగిన చర్చలవల్ల, ఈ సమస్య రాజకీయ పరిష్కారానికి ఎట్టి విధంగాను దోహదం జరగలేదని, నాగా సమస్యపై చేసిన తీర్మానంలో పేర్కొన్నారు. "అయితే అజ్ఞాత నా నాయకులతో ఒకఒప్పందం కుదుర్చుకోడానికి సంప్రతింపులు కొనసాగించవలసిందిగా అతివాద కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘం ప్రభుత్వాన్ని అర్థించింది. ఆ ప్రాంతంలో పోరాటం నిలుపుదలకు ప్రస్తుత ఒప్పందం కొనసాగాలని ఆ తీర్మానం వివరించింది.

మిజో కొండజిల్లా ఆర్థిక సాంస్కృతికాభివృద్ధి చర్యలు తీసుకోవడంలో భారతప్రభుత్వం విఫలం కావడమే ప్రస్తుతం అక్కడ అల్లర్లకు కారణమని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. నాగ, మిజో సమస్యలపై తీర్మానాన్ని అతివాద కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘం ఆమోదించింది. సైనికచర్యలు విరమించి, మిజో కొండజాతుల ప్రతినిధులతో చర్చలు ప్రారంభించవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించారు.

మిజో తిరుగుబాటును అణచివేయడానికి జరిగే యత్నం పోరాటం విస్తృతం కావడానికి దోహదం కాగలదని అతివాద కమ్యూనిస్టు పార్టీ హెచ్చరించింది. నాగభూమిని, కాశ్మీర్ వలె స్వయం ప్రతిపత్తిగల రాష్ట్రంగా చేయాలని కోరారు.

అతివాద కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘం 7 వ రోజు సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. వరంగల్‌జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ అవలంబిస్తున్న అణచివేత విధానాలను, చర్యలను గురించిన తీర్మానాన్ని కూడా సమావేశంలో చర్చించారు.

సమావేశ వివరాలను శ్రీ ఎం. బసవపున్నయ్య పత్రికలవారికి వివరిస్తూ, వేర్పాటు ధోరణులను ప్రచారంచేసేవారిని శిక్షించేందుకు భారతప్రభుత్వం ప్రకటించిన ఆర్డినెన్స్‌ను విశితంగా విమర్శించారు. రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య హక్కులను ఈ ఆర్డినెన్స్ నాశనం చేస్తుందని ఆయన అన్నారు. ఈ ఆర్డినెన్స్‌ద్వారా సంక్రమించే అధికారాన్ని దుర్వినియోగం చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్ చేసిందని, ప్రతిపక్షాలను అణచివేయడానికి ఈ ఆర్డినెన్సు చేయబడినదని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వాన్ని అభిశంసించడానికి పార్లమెంటులోని అతివాద కమ్యూనిస్టువర్గం నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ లోక్‌సభ సభాపతికి తీర్మానం పంపారు. ఆర్డినెన్స్‌ను నిరసిస్తూ సమావేశంలో తీర్మానించారు.

ప్రస్తుత ఆర్థికపరిస్థితి మెరుగుపరచడానికి నివారణోపాయాలు ఏమిటని శ్రీ బసవపున్నయ్యను ప్రశ్నించగా భూస్వామ్యవ్యవస్థను తొలగించాలని, దేశంలోని యావత్‌సంపదనూ జాతీయం చేయాలని అన్నారు. ఈ సమస్యలన్నిటికీ ఇదే పరిష్కారమార్గమని తమ పార్టీ ఏనే పదే చెబుతున్నదని ఆయన వివరించారు.

సామ్రాజ్యవాదం గురించి శ్రీ బసవపున్నయ్య ప్రస్తావించి ప్రపంచంలో సామ్రాజ్యవాదం అనేకరూపాల్లో—అమెరికన్, బ్రిటిష్, జర్మన్ గుత్తపెట్టుబడిదారులు— వుందని చెప్పారు.

వరంగల్‌జిల్లాలో రైతుల అణచివేత ఉద్యమంపై చేసిన తీర్మానం గురించి శ్రీ బసవపున్నయ్య ప్రస్తావించి, ఆ జిల్లాలో చట్టరహితచర్యలను అమలుపరిచడం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని అన్నారు. ఈ అణచివేత చర్యలన్నిటికీ శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి బాధ్యులని శ్రీ బసవపున్నయ్య ఆరోపించారు.

మహారాష్ట్ర—మైసూర్ సరిహద్దు వివాదంపై తీసిన తీర్మానం గురించి శ్రీ బసవపున్నయ్య ప్రస్తావించి, ఆ వ్యవహార పరిష్కారానికి నియమించబడిన సంఘం "బోగస్ సంఘం" అని అభివర్ణించారు. సరిహద్దు సమస్యల పరిష్కారానికి సత్యాగ్రహం మార్గం కాదని అన్నారు. పంజాబ్ గురించి ప్రస్తావించి పంజాబ్‌ను విభజించాలని కమ్యూనిస్టుపార్టీ మొదటినుంచీ కోరుతున్నదని అన్నారు. భారత్, చైనా సరిహద్దు వివాదం గురించి ప్రస్తావించి, స్వర్గీయ నెహ్రూగారి సరిహద్దు వివాదం పరిష్కారం కావాలని కోరారని, అంటే అలా జరగడానికి కాంగ్రెస్ పార్టీ అయనను అనుమతించలేదని శ్రీ బసవపున్నయ్య పేర్కొన్నారు. అదేవిధంగా శ్రీమతి ఇందిరాగాంధి ఇప్పుడు కాంగ్రెస్‌పార్టీచేతిలో కీలుబొమ్మ అని అతివాద కమ్యూనిస్టు నాయకుడు వివర్శించారు. శ్రీ కామరాజును నియంతగా అయన అభివర్ణించారు.

పత్రికలవారు, మహారాష్ట్రవలె కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగడాన్ని ఈ దేశప్రజలు అంగీకరించజాలరని శ్రీ బసవపున్నయ్యఅన్నారు.

శ్రీ బసవపున్నయ్య పాల్గొనగా — డాంగేపై విరుచుకుపడ్డారు. శ్రీ డాంగే 1934 లో బ్రిటిష్ ప్రభుత్వానికి క్షమాపణ చెప్పుకున్నారని, అటువంటి దేశద్రోహికి కమ్యూనిస్టుపార్టీలో స్థానం లేదని శ్రీ బసవపున్నయ్య వివరించారు. శ్రీ డాంగే కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుగా వుండటానికి అనర్హుడని శ్రీ బసవపున్నయ్య అన్నారు. శ్రీ డాంగే ప్రభుత్వ గూఢచారి అని, శ్రీ బసవపున్నయ్య ఆరోపించారు. శ్రీ డాంగే 'చీడపురుగు' అని శ్రీ బసవపున్నయ్య వివర్శించారు. శ్రీమతి ఇందిరాగాంధివల్ల దేశానికి విపత్తు వస్తుందని అయన పేర్కొన్నారు.

పానిపట్ పోలీసు అధికార్లపై చర్య

శ్రీ రామ్‌కిషన్ ప్రకటన

చండీగఢ్, జూన్ 18 : పంజాబీసుబా అల్లర్ల సందర్భంలో ముగ్గురు కాంగ్రెస్ వాదులు హతులైన పానిపట్ సంఘటన సందర్భంగా పానిపట్‌లోని ముగ్గురు పోలీసు అధికారులను బదిలీ చేసి, వారిపై "డిపార్ట్‌మెంటల్" చర్య తీసుకొంటున్నారు.

పానిపట్, భవాని సంఘటనలపై దర్యాప్తుకు నియమించబడిన అంబాలా డివిజన్ కమిషనర్ శ్రీ ఎ. ఎన్. కాశ్యప్, అంబాలా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎన్. ఎన్. మాథుర్‌లు సమర్పించిన నివేదికను పురస్కరించుకొని ఈ చర్య తీసుకొంటున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

పానిపట్ సంఘటనతో సంబంధంవున్న వారిపై నేరాలు మోపడం జరుగుతుందని ఆయన చెప్పారు.

భవానీ ఎస్. డి. బి. డి. ఎన్. పి. లను కూడా వెంటనే బదిలీ చేశారు. ఈ ఇద్దరు అధికారులను, హిన్సార్ డిప్యూటీ కమిషనర్, పోలీసు సూపరింటెండెంట్‌లను సంజాయిషీ ఇవ్వవలసిందిగా కోరారు.

భవానీలోని పోలీసు కాల్పులలో మరణించిన శ్రీ రామ్‌వీర్‌సింగ్ తలిదండ్రులకు ఏడువేల రూపాయలసొమ్ము ఇవ్వాలని ప్రభుత్వం నిశ్చయించినదని శ్రీ రామ్‌కిషన్‌చెప్పారు.

పార్క్స్ ప్రతిభవల్ల ఇంగ్లండ్ కుపైచేయి

లండన్, జూన్ 19 : ఇక్కడ లార్డ్స్‌లో జరగతున్న క్రికెట్ పోటీలో నిన్న ఇంగ్లండ్ జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 355 పరుగులను సాధించి వెస్ట్‌ఇండీస్‌జట్టుపై పైచేయిగా నిలిచింది.

వెస్ట్‌ఇండీస్‌జట్టుకు మొదటి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు మాత్రం లభించాయి.

ఇంగ్లాండ్‌స్కోరు వివరాలు: బాయ్‌కాట్—60, మిల్బర్న్—6, గ్రావెనీ—96, బారింగ్టన్—19, కౌడ్రే—93, డివోలిరా—27, పార్క్స్—91, నైట్—6, టిట్మస్—6, హిగ్స్—13, జోన్స్—0, ఆదనపు పరుగులు 22. మొత్తం 355.

ఇంగ్లాండ్‌జట్టు ఆలౌట్ అయిన తర్వాత వెస్ట్‌ఇండీస్‌జట్టు రెండవ ఇన్నింగ్స్‌ను ప్రారంభించి, ఆటముగిసేసమయానికి ఒక వికెట్ నష్టానికి 18 పరుగులు తీసింది.

స్కోరు వివరాలు: హంట్ (నాట్‌అవుట్)—11, కార్యా—0, కన్లయ్ (నాట్‌అవుట్—7, ఆదనపు పరుగులు—0. మొత్తం—18.

ఇంగ్లాండ్‌జట్టులో టామ్‌గ్రావెనీ—91 పరుగులను, జిమ్‌పార్క్స్—91 పరుగులను తీసి మొదటి ఇన్నింగ్స్‌లో తమజట్టుకు వెస్ట్ ఇండీస్‌జట్టుకంటే 86 పరుగులను ఎక్కువ సాధించారు.

203 పరుగులకే ఇంగ్లాండ్‌జట్టులోని సగంమంది అవుట్ అయ్యారు. అప్పుడు పార్క్స్ రంగంలో ప్రవేశించి, డివోలిరాతో కలసి వెస్ట్‌ఇండీస్ బౌలర్లను నిరోధించారు. డివోలిరా కూడా అత్యద్భుతంగా ఆడాడుకాని 27 వ పరుగులో దురదృష్టవశాత్తు రన్ అవుట్ అయ్యాడు.

ఆ తర్వాత టెన్‌హిగ్స్‌తోకలసి, పార్క్స్ 75 నిమిషాలలో 59 పరుగులు చేశాడు. పార్క్స్ నిన్న మొత్తం 3 గంటల 35 నిముషాలపు ఆడి 9 ఫోర్లను కొట్టాడు.

నడకలో కొత్తరికార్డు సాధనకు యత్నం

ఖట్మండూ, జూన్ 19 : ఆగకుండా ఎక్కువసేపు నడవడంలో ప్రపంచ రికార్డును అధిగమించడానికి జమ్‌షెడ్‌పూర్‌కు చెందిన హర్భన్‌సింగ్ ఇక్కడ ప్రయత్నం చేస్తున్నాడు. ఇదివరకటి రికార్డు 151 గంటలు. ఈ రికార్డునమించి నడవడానికి హర్భన్‌సింగ్ చేసిన ప్రయత్నాలలో ఇప్పటిది అయిదవది.

నిన్నటికి సింగ్ 27 గంటలపాటు నడిచాడు. కీళ్ళలో నొప్పులు పుడుతున్నాయని చెప్పారు.

అమెచ్యూర్ కుస్తీపోటీలలో టర్కీజట్టు గెలుపు

టోకియో, జపాన్, జూన్ 19 : ప్రపంచ అమెచ్యూర్ కుస్తీపోటీలలో టర్కీజట్టు నిన్న ఛాంపియన్‌షిప్‌ను సాధించుకొన్నది. ఈ పోటీలలో మూడు ద్వితీయస్థానాలను, రెండు తృతీయ స్థానాలను గెల్చుకొన్న టర్కీకి 34 పాయింట్లు లభించడంతో ఒక స్వర్ణపతకం కూడా దక్కింది.

నాయకులసమైక్యత

ముఖ్యమంత్రి వ్యాఖ్య

హైదరాబాద్, జూన్ 18: "నేను వ్యాఖ్యానించేదేమీ లేదు" అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, నేడు సంజీవరెడ్డి, శ్రీ సంజీవయ్య గారలు రాష్ట్ర రాజకీయాలలో కలసి పని చేయటానికి అంగీకరించారని ఢిల్లీ నుండి వచ్చిన వార్తలను గురించి విలేకరులు అడుగగా చెప్పారు.

—:o:—

బొంబాయి, జూన్ 18—హనుమాన్ జయంతిని జయప్రదంగా ఆరోహించిన బృందం నేడు ఢిల్లీనుండి బొంబాయి సెంట్రల్ స్టేషన్‌కు వచ్చినప్పుడు ఘనంగా స్వాగతం లభించింది.

"నా ఫిలిప్స్ రేడియో క్యాబినెట్ చాలా అందంగా వుంది. నా గది అలంకరణతో సరిపోతోంది. కాని అన్నింటికీ మించింది దాని శబ్ద మాధుర్యం. నా ఫిలిప్స్ స్విచ్ వేస్తే దాని శబ్ద మాధుర్యంతో గది నిండిపోతుంది."

చూడ ముచ్చటైన నా ఫిలిప్స్ రేడియోను మర్చినా, దాని సహజ శబ్ద మాధుర్యం నన్ను ముగ్ధురాల్ని చేస్తోంది.

ఫిలిప్స్ చేతిలో రేడియో ఇంజనీరింగ్ శిఖరాగ్రాన్నే అందుకుంది.

అందమైన వాటి క్యాబినెట్ స్టైయిల్స్‌ను చూస్తే ఇతర రేడియోలకంటే ఫిలిప్స్ రేడియోలు ఎంత ముందంజ వేసాయో తెలుస్తుంది. రేడియో తయారులో వారు సాధించిన విశేష అభివృద్ధి చెప్పుకోతగింది. ప్రపంచ వ్యాప్తమైనవారి సాంకేతిక పరిజ్ఞానము, రేడియో తయారులో భారతదేశంలో వారికున్న సాటిలేని అనుభవము వ్యక్తమవుతాయి. భారతదేశపు తీవ్రోష్ణ పరిస్థితులలో చాలా బాగా పనిచేసేలా ఫిలిప్స్ రేడియోలు తయారుచేయబడ్డాయి. ఫిలిప్స్ ప్రత్యేకంగా అభివృద్ధిపర్చిన విడిభాగాలతోనే ఇవి తయారయ్యాయి. భారతదేశంలో వేరు ఫిలిప్స్‌వారు ప్రతి ఒక్కటీ ఫిలిప్స్ రేడియో సర్క్యూట్ డిజైన్లకు అనుగుణమైన 500 కు పైగా రకరకాల విడిభాగాలను తయారు చేస్తున్నారు. నాణ్యతలో ఏలాంటి తేడా లేకుండా ఉన్నత ప్రమాణాలతో బాగా పనిచేసేలా పరివరి విధాల అతి జాగ్రత్తగా ఫిలిప్స్ పరీక్ష చేస్తుంటారు.

తిరుగులేని నాణ్యతతోబాటు ఫిలిప్స్ నిపుణుని సహాయం కూడా జోడించారు.

ఎంతో బాగా చేయబడి నమ్మకంగా పని చేస్తున్నా ఫిలిప్స్ రేడియోల్ని కూడా అప్పుడప్పుడు చూస్తూ శుభ్రం చేస్తుండాలి. అందుకే ఫ్యాక్టరీలో శిక్షణ పొందిన డీలర్లను ఫిలిప్స్ దేశమంతటా ఏర్పాటు చేసారు. మీకూ దగ్గర్లో ఒకరున్నారు. మంచి నేర్పరి. రేడియోలను గురించి-ముఖ్యంగా ఫిలిప్స్ రేడియోల్ని గురించి క్షుణ్ణంగా తెలుసు. ఏ చిక్కూ లేకుండా మీ రేడియో బాగా పనిచేసేలా మీ ఫిలిప్స్ డీలరు నమ్మకంగా చూస్తారు. ప్రతి ఫిలిప్స్ రేడియోతో ఓ గ్యారంటీ కార్డిస్తారని గుర్తుంచుకోండి. భారత దేశంలో మీరు ఎక్కడ వున్నా, ఫిలిప్స్ రేడియోను ఎక్కడకొన్నాసరే, గ్యారంటీ కాలంలో నిపుణుని సహాయం వుచితంగా లభిస్తుంది. ఫిలిప్స్ రేడియోను కొన్నప్పుడు మర్చిపోకుండా గ్యారంటీ కార్డు అడిగి తీసుకోండి

శ్రేష్ఠతే చూచేది? పొందండి

PHILIPS

ఫిలిప్స్ రేడియో

సైగాన్ బౌద్ధ కేంద్రంపై ప్రభుత్వ బలాల ముట్టడి

మరో బాలిక ఆత్మాహుతి : హ్యూ నగరం ప్రధాని బావోకి సేనల కైవసం

సైగాన్, జూన్ 19 : బవుద్ధ యువకులు ఒక పోలీసును కాల్చివేయటంతో, సైనిక, పోలీసుదళాలు బవుద్ధుల ప్రధాన కేంద్రమైన దేవాలయాన్ని ముట్టడించాయి.

పోలీసుని కాల్చివేసినవారు ఆ దేవాలయంలో దాగుకొన్నారని భావించటం జరుగుతున్నది. దేవాలయ ప్రవేశమార్గాన్ని ముళ్ళతీగెలతో మూసివేశారు.

సైనికదళాలు దేవాలయంలో ప్రవేశిస్తే బవుద్ధసన్యాసి ఒకరు ఆత్మాహుతి కావిస్తారని సన్యాసులు హెచ్చరిక చేశారు. ద్వారానికి ఎదురుగా వారు చితిపేర్చారు.

18 సంవత్సరాల బాలిక నిన్న బవుద్ధ దేవాలయంవద్ద అగ్నిజ్వాలలో ఆత్మాహుతి కావించింది. ఆలా బలిదానం చేసినవారి సంఖ్య 10కి పెరిగింది.

బవుద్ధదేవాలయంనుంచి వెలువలకు వచ్చిన 40 మంది యువతీయువకులను పోలీసులు అరెస్టుచేసి తీసుకుపోయారు.

అమెరికన్ జీప్‌కారు నొకదాన్ని బవుద్ధ ప్రదర్శకులు నిన్న దగ్ధం చేశారు.

హ్యూనగరం ప్రభుత్వ బలాల కైవసం

సైగాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బవుద్ధులు జరుపుతున్న ప్రతిఘటనోద్యమానికి ప్రధాన కేంద్రమైన హ్యూనగరాన్ని చాలావరకు ప్రభుత్వబలాలు నిన్న ఆక్రమించాయి. కొన్నినెలలుగా ఈ నగరం బవుద్ధ తిరుగుబాటుదారుల అదీనంలో ఉన్నది.

తిరుగుబాటుదారుల ప్రధాన స్థావరమైన బవుద్ధ ఆలయంలోకి ప్రవేశించటంలో తీవ్ర ప్రతిఘటనేమీ ఎదుర్కొనలేదు. ప్రాకారంలోపలివైపునున్న ప్రాంతాన్ని కూడా సైన్యాలు స్వాధీనపరచుకొన్నాయి.

—:o:—

విజయవాడలో అగ్నిబాధిత ప్రాంతాలు

దర్యాప్తు సంఘం న్యాయమూర్తి పరిశీలన

విజయవాడ, జూన్ 19 : విజయవాడ, గుంటూరు, రాష్ట్రంలో తదితరప్రాంతాలలోని ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదాలకు కారణాలను, విచారించి వాటి నిరోధానికి తగినూచనలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన దర్యాప్తు సంఘం అధ్యక్షుడు గుంటూరుజిల్లా సెషన్స్ జడ్జి శ్రీ సి. జగన్నాథాచార్యులు విజయవాడ కృష్ణలంకలో అగ్నిప్రమాదానికి గురియైన ప్రాంతాలను యివాళ సందర్శించారు. కృష్ణలంకలోని భాస్కరరావుపేట, భవానీపురం ముప్పగు ప్రాంతాలను అయన సందర్శించారు.

రేపటినుంచి జూన్ 26 వ తేదీవరకు విజయవాడలో సాక్ష్యాలు సేకరిస్తామని ఆయన తెలియజేశారు. ప్రతిరోజు ఉదయం 8 గంటలనుంచి అగ్నిబాధితప్రాంతాలను తనిఖీ చేస్తామని, 11 గంటలనుంచి సాక్ష్యాల సేకరణ జరుగుతుందని ఆయన తెల్పారు.

ఈనెల 11 వ తేదీనుంచి 18 వ తేదీ వరకు అగ్నిప్రమాదాలపై గుంటూరులో విచారణ జరిపారు. ఇంతవరకు గుంటూరులో దాదాపు 70 మంది తమవంతు సాక్ష్యాలు యిచ్చారని, ఇంకా చాలమంది సాక్ష్యాలు యిస్తారని భావిస్తున్నట్లు శ్రీ జగన్నాథాచార్యులు పేర్కొన్నారు. తిరిగి ఈనెల 27 వ తేదీ నుంచి గుంటూరులో విచారణ ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. జూలై 11 వ తేదీన తాము తిరిగి విజయవాడవచ్చి విచారణలు జరుపగలమని శ్రీ జగన్నాథాచార్యులు చెప్పారు.

అగ్నిప్రమాదాలవల్ల ప్రాణ, ఆస్తినష్టాలు సంభవించిన సెషన్సు జడ్జీలు, కంటికవర్లు గ్రామాలను కూడా తాము సందర్శించగలమని అక్కడివారినుండి కూడా సాక్ష్యాలు సేకరిస్తామని శ్రీ జగన్నాథాచార్యులు తెలిపారు.

ప్రజాస్వామ్య స్థాపన జరక్కపోతే ఇండోనీసియాలో కల్లోలాలు

పార్లమెంటుకు విద్యార్థుల హెచ్చరిక

జకర్తా, జూన్ 19 : ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థను పునరుద్ధరించని పక్షంలో సోమవారం నుంచి ప్రారంభంకానున్న పార్లమెంటు సమావేశాన్ని రద్దుచేసి "ప్రజాస్వామ్య వ్యవస్థను నీడల్లోనే నెలకొల్పగలమని కమ్యూనిస్టు వ్యతిరేక విద్యార్థుల ఐక్య కార్యాచరణ సంఘం నిన్న హెచ్చరిక చేసింది.

పార్లమెంటు సభ్యులు ప్రజల అభిమతాన్ని పరిధ్యానించాలనీ నిన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో విద్యార్థి నాయకులు కోరారు. సుమారు 5 వేలమందికిపైగా, విద్యార్థులు సభలో పాల్గొన్నారు.

విద్యార్థి నాయకుడు లిమ్-బియాన్ మాట్లాడుతూ, యిలా అన్నారు: పార్లమెంటు చర్చలు తీర్మానాలను గురించి నడిచేవైన వార్తలు ఇండోనీసియా ప్రజలకు అవసరం లేదు. 1945 రాజ్యాంగం పునరుద్ధరణకు నిర్ణయం మాత్రమే కావాలని ప్రజలు కోరుతున్నారు.

"ప్రజాస్వామ్యానికి అవరోధం కల్పించే వారి నెవరినైనా సరే వేడి బర్తరఫ్ చేస్తాము'

ఈ బహిరంగసభకుముందు, విద్యార్థులు అధ్యక్షుడు సుకర్నోకు సమర్పించిన రాజకీయ పత్రంలో దిగువ కోర్కెలు వ్యక్తం చేశారు: సుకర్నోను యావజ్జీవ అధ్యక్షుడుగా నియమిస్తూ, చేసిన నిర్ణయాన్ని ప్రజల అభిమతం దృష్ట్యా రద్దుచేయాలి.

1958 నుంచి ఖాళీగావున్న ఉపాధ్యక్ష పదవిని భర్తీచేయాలి.

ఈ బహిరంగసభకు సుమారు 25 మంది పార్లమెంటు సభ్యులు హాజరైనారు. ప్రజల కోర్కెలకు అనుగుణంగా వ్యవహరించగలమని, అలా చేయనిపక్షంలో పార్లమెంటుబోర్డులో నుంచి 'మీరు మమ్ము బయటికి తోసివేయండి" అని వారు అన్నారు.

సుకర్నోను తొలగించేకుట్ర లేదు: జనరల్ సుహార్తో పకటన

అధ్యక్షుడు సుకర్నోను పదవీచ్యుతుడు చేసే ఉద్దేశ్యం యేమీ లేదని జనరల్ సుహార్తో జకార్తా రేడియోలో ప్రసంగిస్తూ స్పష్టపరిచారు.

రేపటినుంచి ప్రారంభంకానున్న పార్లమెంటు సమావేశాల నిమిత్తం సైనిక కట్టుదిట్టాలు అధికం చేశారు.

రహస్య కమ్యూనిస్టు ఉద్యమసూత్రధారులు పార్లమెంటు సమావేశకాలంలో కల్లోలాలు రెచ్చగొట్టాలని యత్నిస్తున్నదని జకార్తా నగర సైనికాధికారి పేర్కొన్నారు.

అస్సాం వరద బాధితులకు కేంద్రం సహాయం

న్యూఢిల్లీ, జూన్ 18 : అస్సాం వరద బాధితులకు సహాయం అందజేయడానికి కేంద్ర పీటిపరిధిలోశాఖ పెక్కువర్యాలను తీసుకొన్నది.

వెంటనే 2 వేల టన్నుల బియ్యం, 2 వేల టన్నుల గోధుమలు పిండిగా చేయవలసిందిగా ఆహారశాఖ ఉత్తర్వు జారీచేసింది. వరద బాధితుల అవసరాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అవసరం గోధుమ నిల్వలుకూడా సంపుతున్నారు.

అవార సహాయం విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పడేందుగాను అవర మంత్రిత్వశాఖకుచెందిన సీనియర్ అధికారి ఒకరు అస్సాం వెళ్ళారు.

ప్రస్తుత సంవత్సరంలో వరద నిరోధక చర్యలను గురించి రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులతో చర్చించేందుకుగాను కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖకుచెందిన ఒక సీనియర్ అధికారి, ఇద్దరు చీఫ్ ఇంజనీర్లు బయలుదేరి వెళ్ళారు.

అమెరికా ప్రతిభవల్ల వియత్నాం కు పైచేయి

సైగాన్, జూన్ 19 : వియత్నాం ఉత్తరప్రాంతంలోని ఒక పోలీసుస్టేషన్‌పై వియత్‌కాంగ్ సైనికులు ఆదివారం ఉదయం ఆకస్మిక దాడిచేసి, ఆ స్టేషన్‌ను స్వాధీనపరచుకొన్నారు. ఆ స్టేషన్‌లోని పోలీసులు ఎదురుకాల్పులు జరిపారు. ఆ తర్వాత వియత్‌కాంగ్ సైనికులు ఆ స్టేషన్‌ను తగలబెట్టారు. ఆ స్టేషన్‌లోని పోలీసులు ఎవరూ మరణించలేదు. వియత్‌కాంగ్ సైనికులు ఆ స్టేషన్‌లోని ఆయుధాలను, మందుగుండు సామగ్రిని తీసుకుపోయారు.

ఆంధ్రపత్రిక

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor S. Sambhu Prasad. Phone: Vijayawada 2667, 660.